స్పెండర్, కోస్లర్, జీడ్ లాంటి వారి రచనలు చదివి అధ్యుదయకవులు వారిని అనుసరించ లేకపోతున్నారని 'ఒక రచయిత' నిందించారు. అధ్యుదయకవులు స్పెండర్ ప్రభృతులకే ఎందుకు అనుసరించాలో అర్థంకావడం కావుస్తుంది. బాయా ఆరగాన్, గోర్పర్తు ఫ్రాస్టు, పాబ్లో నెరూడా వంటి ప్రఖ్యాతిగల రచయితలు, పికాసో వంటి చిత్రకారుడు, పాల్ రాబ్సన్ వంటి గాయకుడూ, కె. డి. కెర్నాల్ వంటి శాస్త్రజ్ఞులు, డీన్ ఆఫ్ కాంటర్బరీ వంటి క్రైస్తవ మత ధర్మాధికారి కమ్యూనిస్టు అనుకూలప్రచారం చేస్తుంటగా వారినెందుకు అనుసరించరుగూడదో అంతకంటే తోచడంలేదు. స్పెండర్ ప్రభృతులు ఒక ప్పుడు కమ్యూనిజంపై కూడాపడినవారే. ముందు కూడాపడి తరవాతి 'మతిభ్రమణ'లేకి 'మతిలో' మార్చుకున్న వారు అప్పుడూ వున్నారు, యిప్పుడూ వున్నారు, యికముందు కూడా వుంటారు. అంతేకాదుంచేతి కమ్యూనిజంలోవున్న ఆకర్షణకి తగ్గినదు పంటాను. స్పెండర్ ప్రభృతులకు కమ్యూనిజంపై కోతి పుట్టడానికి వ్యక్తిగత కారణాలేమైనా వున్నాయా, లేక సిద్ధాంతపరమైన కారణాలే వున్నాయా మనం చెప్పలేము గాని వారు కమ్యూనిజానికి బద్ధ శత్రువులనే విషయం మాత్రం ఖచ్చితంగా చెప్పగలం. సెహ్రూవంటి తటస్థులు చెప్పినట్లూ కొంతవరకు నిజమవుతుందని అనిపిస్తే అనిపించవచ్చును గాని, కమ్యూనిజానికి బద్ధ శత్రువులు, కమ్యూనిజం అంటేనే తీవ్రమైన ఆవేశంలోకి వచ్చేవారూ అయిన స్పెండర్ ప్రభృతుల మాటలను నమ్మడానికి వీల్లేదనిపిస్తుంది. మనకు పత్యేమే కావలసివుంటే వాన్ని వారిదగ్గిర్నించి రాబట్టలేమనీ, వారిమండి ప్రేమంచేత నిర్మితం చేయబడిన పత్యేం మాత్రమే లభిస్తుందనీ అనిపిస్తుంది. వారిని కమ్యూనిస్టు వ్యతిరేక ఆవేరంగు కలిగిన శత్రువులు.

ఇక రచయితల బాధ్యత ఏమిటి అనే దానికి పనూధానం స్థూలంగా చెప్పవచ్చునుగాని 'ఒక టి రెండు మూడు' అని ఎలాగా చెప్పలేరను కుంటాను. పనూజలదినాన్ని, వ్యక్తుల జీవితాన్ని సాహిత్యంలో చిత్రించడానికి రచయిత అయినవాడు ప్రయత్నిస్తాడు పనూజ జీవితంలోనూ, వ్యక్తుల జీవితాల్లోనూ రాజకీయాలకు ఎంతవరకూ స్థానం ఉంటే అంతవరకే సాహిత్యంలో కూడా రాజకీయాలకు స్థానం ఉండాలని, అప్పుడే వాస్తవిక దృక్పథం సిద్ధిస్తుందనీ నా అభిప్రాయం. రాజకీయాలకు సాహిత్యంలో స్థానం కలిగితే, లేక రాజకీయాలు తప్ప కుండా సాహిత్యంలో ఉండిపోయి ఉన్నవారితో నేను ఏకీభవించడం లేదు. రాజకీయాలకు జీవితంలో ఎంత స్థానం, ఎంత ప్రాముఖ్యం ఉందో అంతే సాహిత్యంలోనూ ఉండాలనీ, రాజకీయాలొక్కటే జీవితం కాదు గనుక సాహిత్యం కేవలం రాజకీయ సాహిత్యం కాకూడదనీ నేను భావిస్తున్నాను.

నిత్యమూ మారుతూవుంటే సంఘజీవితంలో విరుద్ధశక్తుల సంఘర్షణ జరుగుతూ వుంటుంది. ఈవిరుద్ధ శక్తులలో ఒకటి నశిస్తూ, మరొకటి వికసిస్తూ ఉంటాయి. ఒకదానికి గతం, మరొకదానికి భవిష్యత్తు మాత్రమే ఉంటాయి. ఈరెండు శక్తుల సంఘర్షణ భవితంగా సమాజం పురోగమిస్తుంది. ఈరెండు శక్తులలో ప్రగతి శీలమైన శక్తి పోషణం చెయ్యడం రచయితలకి కర్తవ్యమనీ, అటువంటి వారికే అధ్యుదయ రచయితలంటారనీ నాభిప్రాయం.

"ఈ కాలపు చదరంగాలలో మా కమ్యూనిస్టు ప్రభుత్వం రష్యాలో పాటించినది ఏమిటి? అది వ్యవహరించే ప్రజాస్వామిక, కార్మికుల ఏమి పాటించి మన్నా"రని బ్రాశారో తూము.

గాంధీ మహాత్ముడు రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సుకి వెళ్లినప్పుడు బ్రిటిష్ రాజు కాళ్ళమీదపడి బీదబాళ్లయిన తన ప్రజలకు స్వాతంత్ర్యభిక్ష పెట్టమని కన్నీరు కార్చినట్లు ఆరోజుల్లో ఒక బ్రిటిషుపత్రిక బ్రాసింది. మన మూర్ఖ్నాసుగారి ధోరణి కూడా ఇలాగే ఎడిసింది. ఒక్క రష్యా సహాయమే కాదు. ప్రపంచంలోని అన్ని దేశాల అభ్యుదయ కాంక్షులైన అందరి ప్రజల సహాయం ఉండబట్టే మనకి స్వాతంత్ర్యం లభించింది. మన స్వాతంత్ర్య యుద్ధం జరిగినన్ని కాలాలలో పాగినంత తీవ్రంగా బ్రిటిష్ గ్రామాలలో కూడా జరిగింది అక్కడ హిట్లర్ మూకలు గెలిస్తే ఇక్కడ మన పని ఏమైపోయేదో!

వ్యక్తిమూలగ లేకుండా విషయ ప్రధానంగా రాస్తే చేసు కుంటూ వని లేదూ ఇచ్చారు. కాని ప్రకాశంగారి వంటి నీతిమంతుణ్ణీ, జల్లపల్లివారివంటి జీవితక్షణీ అనే కవ్వ శ్రాతిపతి అయిన ఆచార్య రంగావంటి అవాపకమానిని ఎలా భరించాలో బాగు తో చదువుకుంటాయి. దీనికి రచయితల గురుతర బాధ్యతకి ఏం సంబంధమని అడగవచ్చు. మనకాలిక రాజకీయ క్షుంధూ మారుతాలను సాహిత్య వస్తువుగా తీసుకోవచ్చునని అంగీకరిస్తే ఇటీవల నేను రాస్తున్న కవిత్వాన్ని కూడా పరిశీలించకుండా నే అర్థంచేసుకోవచ్చు. ఈ దుమారం లేవగొట్టే పత్యాన్నేమనకి దో పాపం ఇస్తున్నారని మిమ్ము మళ్లీమళ్లీ అభినందిస్తున్నాను. ఉద్దియపతి, వాదనలకి నిష్పక్షపాతంగా స్థానమిస్తారని నిష్పక్షపాతంగా విశ్వసిస్తున్నాను. ఔను ఈ తర్కవిధానాలు ఓ పట్టాన తెలియనివారు గాని పడుపారం అటో ఇటో తేల్చుకోలేనివే.

నిజానికి నేను మూర్ఖ్నా పట్టిదానికి కారణం జాసాంతిమాత్రం సాధించడానికి కాదు. జాతుపస్సులోనికి టికి లక్ష్యి తెరచుకొని ఒక జిజ్ఞాసువుగా వెళ్లాను. అక్కడ జాఅనుభవాలన్నీ క్రమక్రమంగా రాస్తాను ఇక్కడ మాత్రం ఒకేఒక్క సంగతి చెబుతాను

జాఅయిదోనెట తిరుపతికొండఎక్కి వెంకటేశ్వరస్వామి విగ్రహం ఎదుట నిలబడ్డప్పుడు జామనస్సాంచల్యమంతా ఒక్క క్షణకాలం మాయమయింది. మళ్ళీ అటువంటి అనుభవం మొన్న జెనీవ, సాలిగ్రామాలనీయం చూచినప్పుడు కలిగింది. అతిరాత్రి కొందరు పన్నడగినప్పుడు "I felt in my mind an absolute zero" అంటే జాయన్న అపార్థంకూడా చెయ్యకున్నారు దీన్ని విపులంగా వివరించాలంటే ఎన్నో Fund a mental question లోకి ఎంతో లోతుగా జరిగాలి.

సోవియట్ యూనియన్ కు మా బృందం వచ్చిన తరవాత మానవత్వంమీద జాకు గల విశ్వాసం మరింత వృద్ధమయింది. భగవంతుడి దిక్కుగా మా నమ్మకం చేస్తున్న మహాప్రయాణంలో సోవియట్ రష్యా అగ్రేసరంగా నడుస్తూంటడడం జాకు కనిపించింది. ఈవత్యాన్ని ఎలుగెత్తి చాటడానికే జాలోని రచనా శక్తిని వినియోగిస్తాను ఇక రచయితగా ఈజాదు జాబాధ్యత

శ్రీ శ్రీ

* * *

"శ్రీశ్రీని కమ్యూనిస్టు అనటం నీచం"

ఆర్యా, శ్రీ శ్రీ "... విశాఖపట్టణంలో బాంబులుపడుతే ఢిల్లీ జాకా పరుగెత్తిన ప్రజలున్న భారతదేశం విరుచుంద బూమిలోనిదం పరిహాపాస్పద మవుతుంది" అన్న జాక్యాన్ని అపార్థం చేసుకు నేందుకు వీలవుతుంది. కాని నిజంగా శ్రీ శ్రీ భారతప్రజల్ని భీరువులుగా చిత్రించాలని లేదా వ్యక్తియొక్క కిందుబరచాలని బ్రాసిన వాక్యం కాదది. విశాఖలేకుండా ఆ మాటల్ని శ్రీ శ్రీ వ్రాయటం పాంబాపే. విశాఖపట్టణంలో బాంబులుపడితే ఢిల్లీ జాకా ప్రజలు పరుగెత్తరు. ప్రజలకు యీ రెండు మూడు దశాబ్దాల్లోను వాయుకత్వం వహించినవారి నిర్వాకమది. మన స్వాతంత్ర్య పోరాటంలో కే ప్రజల్ని అలా తయారుచేసిన తప్పు అది. విలక్షణమైన సిద్ధాంతస్థాయిలేని జాతీయ నాయకత్వం ప్రజల్ని వీరులుగా చేసే బదులు భీరువులుగా తయారుచేసింది. నాయకులవలనే వారు తమ వ్యక్తిత్వాన్ని గుడ్డిగా ఆ రాధించే వారు గా ప్రజల్ని తమ వైరాగి చిట్కాలవంటి ఎత్తుగడలతో తయారుచేసారు. ప్రజల్ని ఉద్రేకపరచటం, ప్రజల పుద్రేకపుశ్వాసలు మాకి తెలిసి పాస్యోపాస్యాదులలో (బ్రిటిషు వారితో) రాజీ పడిరించుకోవటం, కడకు పోరాటాలకే ప్రజాసాంధ్రత ఇచ్చి కదలటం వలన మాకు చేసింది జాతీయ నాయకత్వమవ్వడే. ఆంగ్లేయులలో ఆపోజిషనంగంలో ప్రజల్ని పాలులుగా వుపయోగించుకుంటే గాని భారతీయుల్ని వీరులుగా చేయని జాతీయ నాయకత్వమే భీరువు. శ్రీ శ్రీ విశదగ యుచ్చిపుంటే బాగుండును.

'కళాకారులు మా కవ్వ కమ్యూనియ నిర్మాతలు! కళాకారి మూలాల ప్రజా నీకానికంటే ఎంతో పుత్రిముడు మా నోత్తిముడైన రచయిత, కవి ప్రజల సాహ్యానికి, మా జా 0 కుధిమునకు వైకాశికుడుగా గానం చేస్తూ మార్గం మూపబలికిన మార్గదర్శి. మా పుత్రుడే

ప్రపంచ పరిస్థితులు తెలుసుకు నేందుకు ప్రత్రికలు ఇవ్వకుండా నిరంకుశత్వంతో బాధిస్తూన్న ప్రభుత్వాన్ని పనుర్దించిన జాడు అభ్యుదయ కవేనా అని జా ప్రశ్న. పమ్మెలు చేసినా, జారకాసు చేసినా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసా పూరితమైన విధానాలను అనుసరిస్తున్న వ్యక్తులకు, పారీలకు సెకిరం రక్షణ యిచ్చిన మాతృభూమి ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి ప్రయత్నించి విఫలులైన కమ్యూనిస్టులకు చేయూత నిచ్చి భారతదేశ గౌరవాన్ని మంటకలిపిన "అభ్యుదయ కవులు" ఒక్క పర్యాయము వెనక్కు తిరిగి ఆలోచించుకోవాలని జా విజ్ఞప్తి. మాతృదేశ గౌరవాన్ని జాతిసమక్షమే పరాయి ప్రభుత్వాన్ని పొగడేవారిని రష్యాలో ఉరితీస్తారు కదా! అదే విధానాన్ని మనదేశంలో అవ్వయిందనే పక్షే "రష్యా ప్రజాస్వామ్యము" కర్థిల్లి గలదు గాలేలు!

రష్యాలోనున్న కోట్లకొలది ప్రజలకు వ్యక్తిత్వాలు ఒకేమూదిరి ఎలా వున్నాయి? అక్కడి అందరికవుల భావాలు ఒక రకమైనవిగా ఎలా తయారయ్యాయి? అక్కడి పాహిత్యమంతా మూసలో తయారీలా ఎందుచేత వుంటుంది? ఇవన్నీ పాటలేకా తిండి పుష్కలంత మాత్రాన సాధ్యమా! మానవులు బహువిధభావాలు కలవారుకదా! అందరిభావాలు ఒకే మూదిరివుంటే, పర్కములో ఒక యజమాని క్రింద పంచరించే జంతువులకు, అలాంటి ప్రజలకు తారతమ్యమేమి ఉంది? అయినా రష్యాలో విప్లవానికి పూర్వం వచ్చిన మహాకవులను, రచయితలను మరిపించగలవారు క్రిందటి 30 ఏళ్ళలో ఒక్కరైనా వచ్చారా? దీనికి కారణం ఏమంటారు? రష్యాలో విధానాన్ని బట్టి అక్కడి నియంత్రృత్వం కాందివిశ్రాంతి. అవల కమ్యూనిస్టుల విధానమే అదికదా! ఒక రాజకీయ పేర్తి చెప్పినట్లు "మనం ఆహారం కేక పాకే కొంతకాలం బ్రతుకగలం, నీరు లేకపోతే మరికొంత తక్కువ కాలం బ్రతుకగలం కాని గాలి లేకపోతే అయిదు నిముషాలు మాత్రం బ్రతుకగలం. అలాగే తిండి, బట్ట వున్నప్పటికీ వ్యక్తి స్వాతంత్ర్యం లేకపోతే అయిదు నెలలు మాత్రం బ్రతుకుటవ్యర్థమే" నిజంగా ఆత్మహత్యాసదృశ్యమే!

రష్యాకు స్వాతంత్ర్యం సిద్ధించి ఇప్పటికి మూడు తుప్పటి సంవత్సరాలు గడిచింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరవాత కేలకొలది మానవులను ఉరికొక్కించి, లక్షలకొలది గ్రామకులను కారిక శిబిరాలలో త్రోసి ఇప్పటికి చేసింది ఏమిటీ అంటే ఇంకా 'రష్యాలో పోలీసిజం రాలేదు!' అంటున్నారు మనదేశం సంగతి. మనకు స్వాతంత్ర్యం లభించి ఏడేళ్లుకాలేదు. అయినప్పటికి ఇక్కడి అభివృద్ధిని 20 సంవత్సరాలవాటి రష్యాతో పోల్చుకుంటే చాల గొప్పగా జరిగిందని చెప్పవచ్చు. అయినప్పటికి ఒక్క మాన పుట్టిపోడు ఉరికొక్కించకుండా ఆహారాయకంగా అపడగలుగుతున్నారు ప్రభుత్వాన్ని కొద్ది తప్పులుంటే యుండవచ్చు కాని సహా ను ప్రపంచమంతా (రష్యా వైపాలతో సహా), పోల్లో పాగడుతుండగా 'అభ్యుదయ' కవులు కొందరికి కన్నెర్రగా వుండవచ్చును.

కమ్యూనిస్టులు విమర్శించగలరు! జాకి విధానమే అది; ఇంతేతో ఊరుకుంటే బాగుండును. పై పై విధానాలు వారికి చాలా ఉన్నాయి. అందుచేతనే భారతప్రజలు కమ్యూనిజమంటే అసహ్యించుకుంటారు.

అటువంటి కమ్యూనిజాన్ని పనుర్దించడమనగా లేక గ్రామీణ నియంత్రృత్వానికి నిలయమై, వ్యక్తి స్వాతంత్ర్యానికి తిలోదకాలిచ్చిన రష్యా ప్రభుత్వ విధానాన్ని ప్రశంసించినంతమాత్రాన కొందరు కవుల అభ్యుదయ కవులయారనుకుంటాను. అందుచేతనే వారి విధానాలు వీరికి అబ్బినాయి. అది వారి లక్ష్యం మరో ప్రపంచయుద్ధం కాలాలు! ఇందులో ఆశ్చర్యమేముంది?

ఎర్రకోటమీద ఎర్రజండా కట్టి అ కాలాన ఎత్తుత్రలోకంలో కవి మరి మూడు భారతప్రజలను మధ్యపెట్ట జాస్తున్నారా! అభ్యుదయకవులు, రష్యా మానవపుత్రులు! నేడు గంగాధివారి అపవిత్రమయింది! ఓల్గానది పుండిగా మవుతుటకి! తొందరగా కలవు పుచ్చుకోవచ్చు ఎర్రనీటకోవరం

ఆర్. కె. దాసు

* * *

సాహిత్య విమర్శకుల ఇళ్లపై దండయాత్ర!

ఆర్యా!

7-1-55 వ తేదీ పత్రికలో మహాకవి అనబడే శ్రీ శ్రీగారి లేఖ చదివాను. ఆ లేఖలోని వారి భావ, భావాలు చదివినవారు యీయనకు ఆ విధమైన రసికత్వం గలిగిన వారిగా ఎంతో అభిమానిస్తారు. ఆత్మగౌరవం, ఉదారహృదయం ఉంటేనే మహాకవికింత పంపుచిత భావాలు, కవితలు వ్రాసే పరిహాసం ఎందుకో!

ఏ అధికారమూకూడా చేతిలో లేకుండానే యీ కమ్యూనిస్టులకు వారియొక్క, వారికి ప్రక్కకాలాలు నేనే కవిపుంగవులయొక్క, రచనలు, గేయాలు, ఉపన్యాసాలు యింత దౌర్జన్యపూరితంగా వుంటున్నాయే, యిక మన ఖర్మకొలి అధికారమే వారికి సిద్ధిస్తే వారి పరిపాలన ఎలా వుంటుందో ఏకొంచెం ఆలోచించినా ప్రజలకు అర్థమవకపోదు. విమర్శన అన్నది వారికి నిందగా తోచకపోతే "ఒక రచయిత" విమర్శ విమర్శకులకు అగ్రహం ఎందుకు? యిది యూనాటికేదీ కాదు. పిచ్చాపాటుంది.

అభ్యుదయ రచయితలమని పేరు పెట్టుకుని దేశాభ్యుదయానికి పాటుపడకుండా ఒకరు "జాతీయ రచనాసంస్థ" అనే పేరుతో కొందరు మిత్రులం ఒక సంఘాన్ని స్థాపించుకుని వీరి పొంక ప్రచారాన్ని విమర్శించినందుకు మా మండలి స్థాపకులలో ఒకరకు శ్రీ శ్రీ కోటయ్యగారి యింటిమీదకు జాడిపెడ్డలారే! విమర్శంటే ఎందుకు వీరికింత భయం? విమర్శకు పత్రమపడ్డరుగులలో ప్రతి విమర్శ చేయడం చేతగాక ఉస్సు ముచ్చిపళిమతో జారి అనుబంధ రంగను బయట పెట్టడమనే కొత్తాన్యం యీ మహాకవివంటివారికి, జారి అభిమాన పార్టీవారికి ఎప్పుడూ అలవాటే. ఇటువంటివారి చేతులలోనికే ప్రభుత్వం వస్తే ఎందరు దేశభక్తులకు చెరియాగతి ప్రాప్తిస్తుందో!

విమర్శలో తప్పులుంటే - వాటిని ఖండించేశక్తివుంటే పత్రమైన పంథాలో సలక్షణమైన భాషలో విమర్శించండి. మహాకవి అనేవారి యిలా ఖండాలు తెచ్చుకుంటూంటే- "దేశం విమర్శిస్తే మా కెందుకు మా పార్టీ మాకు దేశం. దాని ప్రచారమే మాకు ముఖ్యం" అనుకునేవారి రచనలనుగురించి అనుకోవడమే అవసరం.

వ్యక్తిస్వాతంత్ర్యం గల ప్రజాస్వామ్యం కోరే ఆంధ్ర రచయితలు నేటికైనా యథార్థాన్ని గుర్తించి అట్టి ప్రజాస్వామ్యంకొరకు తమకలాలకు పని చెప్పకోరని విశ్వసిస్తున్నాను. మా రచనలతో కవిత్వంలో నేడు ఆంధ్ర దేశానికి కావలసినవారెవరో పండిగ్గా తప్పలోనున్న ప్రజలకు విశదంచేసి దేశాన్ని నియంత్రృత్వ విధానాల పాలు కకుండా ప్రచారంచేయుటలేక బాధ్యతను ప్రతి ఆంధ్ర రచయితా గుర్తించ ప్రార్థన.

బగడాల హరిప్రసాదరావు,
పీ. టీ. యు.

అస్సామ్ మాజీ ముఖ్యమంత్రి సాదుల్లా మృతి

షిల్లాంగ్, జనవరి 8. అస్సామ్ మాజీ ముఖ్యమంత్రి, రాజ్యాంగ రచనా సంఘ సభ్యుడుఅయిన సయ్యద్ సాదుల్లా పాదుల్లా ఈరోజు ఉదయం గౌహాతీలో మరణించారు.

కీ. శే. ఎస్. వి. గోవిందరాజెన్

బెంగుళూరు, జనవరి 9. ప్రాంతీ ఇంగ్లీషు దినపత్రిక 'డెయిలీ పోస్టు' మాజీ సంపాదకుడూ ప్రకాశకుడూ అయిన యస్. వి. గోవిందరాజెన్ గారు ఇవాళ మధ్యాహ్నం స్వర్గస్థులయ్యారు. ఆయన వయస్సు 65 ఏండ్లు.

గుజరాత్ కార్మిక స్త్రీల సంఘం

స్థాపనకు అహమదాబాద్‌లో నిశ్చయం

అహమదాబాద్, జనవరి 9: గుజరాత్ కార్మికస్త్రీలు తమకు విడిగా కార్మికసంఘాన్ని నెలకొల్పవలసిందుకు నేడిక్కడ నిశ్చయించారు. స్త్రీలకు సంబంధించిన ప్రత్యేక సమస్యలు ఉన్నవనీ, స్త్రీలు విడిగా జరుగుచున్న కార్మికసంఘంగా ఏర్పాటు అయితేనే తప్ప, వారికి న్యాయం జరిగదనీ పనూదే ప్రతిపాదనలు పొత్పరించారు. కార్మికోద్యమ నాయకురాల్లు కొందరు ఈ ప్రత్యేకసంఘ స్థాపనకు పూనుకున్నారు.

నేటి సమావేశానికి శ్రీమతి కారబాయి సేత మేనాకా అనే సంఘసేవకురాలు అధ్యక్షత వహించింది.

1948 లో కొన్ని కొన్ని పరిశ్రమల్లో కనీస వేతనాలను నిర్ణయించిందే మొదలు, యజమానులు ఏవో కారణాలు చెప్పి, అనేకమందిని పనుల్లోనుంచి తొలగిస్తున్నారని ఈ ఉద్యమ ప్రముఖులు ఆరోపిస్తున్నారు. అప్పటిలో, విద్యాలయాల్లోనూ, స్థానిక సంస్థల్లోనూ కూడా స్త్రీలకు న్యాయం జరగటం లేదని వాళ్లు అంటున్నారు.

"సైన్యం కాంగ్రెస్" అధ్యక్షుడుగా డా॥ బి.సి. రాయ్

బరోడా, జనవరి 8: 1955-57 వ సంవత్సరానికి ఇండియన్ సైన్స్ కాంగ్రెసు అధ్యక్షుడుగా పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి డా॥ బి. సి. రాయ్ ఇవాళ ఎన్నుకోబడారు. అధ్యక్షులను రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకోవడం ఈ సంస్థకు పరిపాటి అయినందువల్ల 1956-57 వ అధ్యక్షుడుగా కేంద్ర భూగర్భశాస్త్ర పరిశీలన శాఖ డైరెక్టరు డా॥ ఎం. ఎస్. కృష్ణన్ కు క్రిందటి సంవత్సరమే ఎన్నుకోబడడం జరిగింది.

పోతే, ఈ సంస్థ వివిధ శాఖలకు 38 మంది అధ్యక్షులనూ, కార్యవర్గానికి 10 మందినీ, సైన్సు కాంగ్రెసు మండలి సభ్యులుగా, ఎనమండుగురినీ, కార్యదర్శిగా బి. బి. కోకీ (బరోడా) గారినీ ఇవాళే ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సంవత్సరపు సమావేశం అగ్రాలో జరుపాలనిగూడా నేడు నిశ్చయించారు.

(పి. టి. ఐ.)

2-నిమిషాలు సక్రమంగా తోముకుంటే

కాల్గేట్ టూత్ పౌడర్ మీకు ఈ మూడింటినిస్తుంది

✓కమ్మని వాసన!
✓దంతక్షయం తగ్గుదల!
✓తెల్లని పళ్లు!

పూర్తిగా నోటికి రక్షణయేగాక, పళ్లు తళతళా మెరుస్తూ వుండాలంటే, దంత వైద్యులు ఆమోదించిన విధంగా క్రమం తప్పకుండా కాల్గేట్ టూత్ పౌడర్ వాడండి:

- భోజనం తినవద్దల్లా, రెండవే 2 నిమిషాలు కాల్గేట్ టూత్ పౌడరుతో పళ్లు తోముకోండి.
- లోపల, బయట, పైన—మూడు వైపులా తోముకోండి.
- ఎల్లవేళలా చిగుళ్లకు తగులుతూంటా పళ్లు తోముకోండి.

జయోస్టో సైజు కొని మీ డబ్బు ఆదా చేసుకోండి

రుజువైనవిధానం ప్రారంభించబడినేడే

సత్ఫలితాలకు దంతవైద్యులు ఆమోదించిన విధానం

దేశము కాలము

... నౌకాశాస్త్రములో

సరిగా కాలము గమనించుట అత్యావశ్యకము

శ్రమపరిశ్రమాభివృద్ధిచెందు దేశమునకు తయారుచేయుటకు వలయువస్తువులు, బరువైన యంత్రములు, మరియు ఇతర పరిశ్రమలు అభివృద్ధికి గొప్ప హైడ్రో ఎలెక్ట్రిక్కు ప్రాజెక్టులకు, వలయు సరకులు, తెచ్చు భారము వర్తక ఓడల సముదాయమే భరించవలసున్నది. "సామానులు సరిగాలములో చేర్చబడవలయును. ఈ బాధ్యత ఓడల నాయకునిది. అతని రాక పోకలు సముద్రప్రవాహములో ఏకీభవించి యుండవలయును. అతని కాలపరిమాణము స్వైన గంటలకొలది ఆలస్యమును, విలువ లేని కాలము, డబ్బు వ్యర్థమగును. ఈ నష్టమును ఇప్పుడే వృద్ధిచెందు దేశము భరింపజాలదు. గడియారము అవశ్యకము. భోగవస్తువుగాదు. స్విస్సు జివెల్డు-లీవర్ గడియారమే మీరు ఖర్చుచేయు డబ్బుకు ఉత్తమ విలువ నిచ్చునది.



స్విస్సు జివెల్డు-లీవర్ గడియారమే మీరు ఖర్చుచేయు డబ్బుకు ఉత్తమ విలువ నిచ్చునది

SWISS FEDERATION WATCH MANUFACTURERS

స్విట్జరులాండు గడియారము తయారించువారు

FHI-12 TEL

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ పుష్య బ॥ తృతీయ 1955 జనవరి 11 మంగళవారం మం॥తృతీయ 12-40అ॥శే7-14 వర్జ్యం 19-9 ల 20-44 కు.

బ॥ భరణి జనవరి 12 బుధవారం మం॥ భరణి 12-2 దుర్ముహూర్తం 7-8 వర్జ్యం 25-14 ల 26-52 కు.

ఆంధ్రపత్రిక

ఓడల రేవులకు దొంగలెందరో
కడకట్ట యత్రియకు వన కుసుమాల కరగి ఆ
శాంతంగ నవనేయుటకు
పూజాదులకు వనకుసుమాలు కావలెనంటాన్
(మహాభారతము)

జయ సం॥ పుష్య బ॥ తృతీయ
మంగళవారం

పంచవర్ష ప్రణాళిక ప్రచారం

పంచవర్ష ప్రణాళికను ప్రజలకు విన్నవించి హితం చేయకల్గినవి సమాజ వికాస కేంద్రాలు ప్రజలను కార్యోన్ముఖులుగ చేయగలశక్తి ఈ కేంద్రాలకు వున్నది. పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను ప్రజలకు వివేదం చేసి, ప్రణాళిక అమలు కావడానికి ప్రజల సహాయ సహకారములను సంపాదించగల శక్తి ఈ కేంద్రాలకు వున్నది. ఇంతవరకు పంచవర్ష ప్రణాళిక పేరు మాత్రమే ప్రచారమైనది కాని, ప్రణాళికాంశాలు తగినంతగా ప్రచారం కాలేదు. కారణం—ఈ సమాజ వికాస కేంద్రాలు, సమాజము, వికాసము లేని కేంద్రాలుగా వర్ధిల్లుతూ వుండడమే ఈ సమాజ వికాస కేంద్రములు గాని, జాతీయ విస్తరణ సేవాసంస్థలు గాని ప్రజలను తగినంతగా ఆకర్షించుకున్నట్లు కన్పించదు. ప్రచార లోపము ఈ పరిస్థితికి కొంతవరకు కారణమై వుండవచ్చును. సత్కార్యాలకైనా, మంచి పనులకైనా, భారతీయులకు మంచి అలవాటు కలదని ప్రధానమంత్రి నెహ్రూ స్పష్టంచేశారు. హెచ్చుతగ్గులనే గాక, భారతీయులను కూడా నిర్మూలించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందని ఉద్ఘాటించారు. అందుకు కార్యక్రమాలను తయారు చేస్తున్నారు ఈ విషయాలు ప్రజా సామాన్యంలో ఎంత వరకు ప్రచారమైనవి?

అధికారులు రాజకీయాలలో పాల్గొనరాదు. మంచిదే కాని కేంద్రప్రభుత్వ నిర్ణయాలను, ఆ నిర్ణయాలను అమలు జరపడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకుంటున్న దర్యలను ప్రజలకు వివేదంచేయడం రాజకీయాలు కావు కదా ప్రజలు, ప్రజా సమన్వయలనేరికి అధికారులకు, అంధికారులకు కూడా రాజకీయాలు తప్పవు మరొక విషయం, మరొక సమస్యా స్ఫురణకు రాదు ఈ మనస్తత్వం, ఈ దృక్పథం అన్ని వర్గాలవారిని అవహించి వున్నది. ఇది మారుపొందితే గాని అధికారులు ప్రజల మధ్యకు రాలేరు. ప్రజలకు ప్రభుత్వం తమదేనన్న అభిప్రాయం కల్గదు అధికారవర్గానికి ప్రజలకు మంత్రివర్గాలు శాసన సభలు అనుసంధాన కర్తలని భావించవచ్చును మంత్రులు, వారిని మంత్రులుగా నియమించిన శాసనసభ్యులు మన దేశంలో ఇంతవరకు రాజకీయరంగాన్ని అధిగమించ లేదు. కనుకనే అధికారుల దృక్పథం, ప్రవర్తన, ప్రవృత్తి అన్నీ మారడం అవసరమనిపిస్తున్నది

పెన్నవంతెన

ప్రభుత్వాన్ని, ఇంజనీర్లను, పనివారిని ఈ పెన్నవంతెను నిర్మించిపెట్టిందుకు అభినందిస్తున్నాము దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పదేళ్లలో, మద్రాసు కలకత్తా మార్గంలో రెండు వంతెనలేర్పడ్డాయి - నాగావళిమీద, పెన్నమీద కృష్ణానది పైన వంతెన రెండేళ్లలో తయారవుతుంది ఈ పేపరిలో గాతమిపైన వంతెన నిర్మాణ కృషికూడా ప్రారంభమవుతుంది మిగిలింది పశ్చిమపైన వంతెన. గాతమి పశ్చిమపైన వంతెనలు పూర్తి కానిదే మద్రాసు కలకత్తా మార్గానికి అవరోధాలు తొలగినట్లుకాదు. ఇదేవిధంగా కన్యాకుమారి కాశీ మార్గంలో కూడా ఆంధ్ర రాష్ట్రంలో కడప జిల్లాలో పెన్నార్ పైన, కర్నూలు దగ్గర తుంగభద్రపైనా వంతెనలను కట్టాల్సి వున్నది. కడపజిల్లాలో వంతెన నిర్మాణం కూడా ఈ సంవత్సరమే ప్రారంభమవుతుంది

వంతెనల నిర్మాణానికి [illegible]

సంగా రాష్ట్రప్రభుత్వాలది రాష్ట్ర అధికార అనధికార ప్రముఖులది ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నవి. పంచవర్ష ప్రణాళిక నిరర్థకమని భావిస్తున్నవార్ని వదిలివేసినా, పంచవర్ష ప్రణాళికలో విశ్వాసం కలవారు, ఆ ప్రణాళికా నిర్వహణలో సంబంధం కలవారు ఆ ప్రణాళికనుగురించి గాని, అప్రణాళిక ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంత వరకు పూర్తిగా అమలు జరిగినప్పుడు ప్రజల జీవన ప్రమాణం, జాతీయాదాయం ఎలా అభివృద్ధి కాందుతుందన్న విషయాన్ని గురించిగాని ప్రజలకు ఎందుకు బోధించుటలేదో తెలియదు.

నవ్యభారత సమాజం సమత్వంపై ఏర్పడాలని, ఏర్పడగలదని ప్రధానమంత్రి నెహ్రూ స్పష్టంచేశారు. హెచ్చుతగ్గులనే గాక, భారతీయులను కూడా నిర్మూలించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందని ఉద్ఘాటించారు. అందుకు కార్యక్రమాలను తయారు చేస్తున్నారు ఈ విషయాలు ప్రజా సామాన్యంలో ఎంత వరకు ప్రచారమైనవి?

అధికారులు రాజకీయాలలో పాల్గొనరాదు. మంచిదే కాని కేంద్రప్రభుత్వ నిర్ణయాలను, ఆ నిర్ణయాలను అమలు జరపడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకుంటున్న దర్యలను ప్రజలకు వివేదంచేయడం రాజకీయాలు కావు కదా ప్రజలు, ప్రజా సమన్వయలనేరికి అధికారులకు, అంధికారులకు కూడా రాజకీయాలు తప్పవు మరొక విషయం, మరొక సమస్యా స్ఫురణకు రాదు ఈ మనస్తత్వం, ఈ దృక్పథం అన్ని వర్గాలవార్ని అవహించి వున్నది. ఇది మారుపొందితే గాని అధికారులు ప్రజల మధ్యకు రాలేరు. ప్రజలకు ప్రభుత్వం తమదేనన్న అభిప్రాయం కల్గదు అధికారవర్గానికి ప్రజలకు మంత్రివర్గాలు శాసన సభలు అనుసంధాన కర్తలని భావించవచ్చును మంత్రులు, వార్ని మంత్రులుగా నియమించిన శాసనసభ్యులు మన దేశంలో ఇంతవరకు రాజకీయరంగాన్ని అధిగమించ లేదు. కనుకనే అధికారుల దృక్పథం, ప్రవర్తన, ప్రవృత్తి అన్నీ మారడం అవసరమనిపిస్తున్నది

ఐక్యరాజ్యసమితి సమాచారం

మద్రాసు విశ్వ విద్యాలయంలో గోష్ఠి

మద్రాసు, జనవరి 9 ఐక్యరాజ్య సమితిని గూర్చి తెలియజెప్పటం ఎట్లాగా అనే విషయం పైన జనవరి 10 నుంచి 14 వరకూ మద్రాసు విశ్వవిద్యాలయం ఎకానమిక్స్ హాలు (మెరీనా) లో గోష్ఠి జరుగుతుంది.

జనవరి 10 వాడు ఉదయం 11 గంటలకు డా॥ లక్ష్మణస్వామి మొదలియారు గోష్ఠికి ప్రస్తావన చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు సమితిని కార్యాలయ కార్యక్రమాలపై శె. వి. ఆర్ప్ ప్రసంగిస్తారు. జనవరి 11 ఉదయం 9 గంటలకు శ్రీ వి. కె. ఆర్. మీనన్ అంతర్జాతీయ కార్మిక సంస్థపైనా, 11 గంటలకు శ్రీ సి. వి. ఆచార్య సమితి ఆహార వ్యవసాయ సంస్థ పైనా ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు సమితి శాస్త్రీయ సంస్థను గూర్చి, 4 గంటలకు ప్రపంచ ఆరోగ్య సంస్థను గూర్చి ప్రసంగాలు జరుగుతవి. జనవరి 12 వాడు గోష్ఠి ప్రారంభం. వివిధరంగాలపై చర్చలు. పాయింట్ ఫోర్ పథకం చిత్రాలు. జనవరి 13 వాడు గోష్ఠి. జనవరి 14 వాడు 11 గంటలకు వివిధ గోష్ఠుల నివేదికను పరిశీలించి సమన్వయ నివేదికను రూపొందించటం జరుగుతాయి.

నేపనల్ కేడెట్ వైమానిక శాఖ

ఆవడిలో వందన స్వీకార సభ

మద్రాసు, జనవరి 9: వైమానిక దళాల యన్. సి. సి. అఖిల భారత సమావేశం నిన్న సాయంత్రం ఆవడిలో పరేడు వందన స్వీకారములతో ముగిసినది.

బెంగుళూరు ఐ. ఎ. ఎస్. శేషాద్రి ఏయిర్ కమాండోర్, యన్. యన్. గోయల్ గారు వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన 3 దళాల వారిని మొత్తం 500 కేడెట్లను తనిఖీ చేసి వందనము స్వీకరించారు ఈ కేడెట్లు ఆవడిలో డిశంబరు 27-జనవరి నుండి సమావేశమవుతున్నారు కేడెట్లు ఉన్న శాఖలకు క్రమశిక్షణ దేహబలము మూడేళ్ల శిక్షణ పరీక్షలను యన్. సి. సి. తర్ఫీదు జ్ఞాన్ పొందగలిగి చోలో యే ఉద్యోగానికైనా అర్హులై యుండుటకు తయారు కావాలని శ్రీ గోయల్ గారు ఉద్బోధించారు

అనంతరం ఆయన వివిధ బోటీలలో పెగ్గినవారికి బహుమతులు పంచారు.

వింగ్ కమాండర్ సత్యనారాయణ గారు ప్రారంభంలో నివేదికను చదివి [illegible]

ఇవ్వటంలో గాని, కోడ్డు నిధి నుంచి డబ్బును కేటాయించటంలో గాని, కేంద్రప్రభుత్వం వెనుకాడినట్లు దాఖలాలు లేవు గాని, ఈ వంతెనల నమూనాలను తయారుచేయుటంలో, నిర్మాణస్థలాలను నిర్ణయించటంలో కేంద్ర ఇంజనీర్లకూ రాష్ట్ర ఇంజనీర్లకూ ఎడతెగని ఉత్తర ప్రత్యుత్తరాలు జరగటం వల్ల, ఆలస్యాలు జరుగుతున్నాయి జాతీయ మార్గాల వంతెనలు వెడల్పుగా ఉండకతప్పదు. ఆ వెడల్పేదో ముందుగానే తేల్చుకుంటే అన్ని వంతెనలకు వెడల్పు ఎంత ఉండాలో నిర్ణయమయిపోతుంది స్థానిక నిర్ణయంలోనూ, జాతీయ మార్గానికి దగ్గరలో ఉన్న స్థానాన్ని ఎన్నుకోటమే ఇంగితం ఇక ఇంజనీర్లలో ఎందుకు ఇంతకంతకు రాద్ధాంతాలు పెరుగుతవో బోధపడదు. ప్రభుత్వం చేసే పనీ చేస్తూ, ఆలస్యం జరగటం ద్వారా, అసంతృప్తుల నెందుకు సంపాదించుకోవాలి?

మనకు సమర్థులైన ఇంజనీర్లు అనేకులున్నారు నిర్మాణ సామగ్రి కూడా దేశంలోనే లభిస్తోంది నిపుణులైనవారు ఉన్నట్లు నిర్మాణాలే జాటుతున్నాయి పెన్నవంతెన నిర్మాణానికి ఐదేళ్లు పట్టింది కృష్ణవంతెనకు మూడు నాలుగేళ్లు చాలునని ఇంజనీర్లుచెప్తున్నారు కొంత వేగం అత్యావశ్యకమని నిర్మించేవారికీ గూడా అవగతమై ఉంటుంది.

అలస్యంగా వచ్చారు దయచేయండి!

పరిశ్రమల నిర్వహణలో ఎక్కువ బాధ్యతలను వహించడానికి కార్మికులు సన్నద్ధం కావాలని శ్రీ గుల్జరీలాల్ నందా గారు ఉద్ఘాటించారు —నేషనల్ హెరాల్డ్

అదీ ఇదీ అన్నీ....

ఆరళ్ళ పరిపాలనను కట్టకట్టి మూటి, ఇక ఈ కాంగ్రెస్ వారికి సోట్లు ఇవ్వరాదని ఆంధ్రప్రజలు తీర్మానించుకున్నారు.

రాష్ట్రంలో ధూర్తులు బూర్జువా ప్రభుత్వానికి వ్యక్తిపెప్పడానికి ఆంధ్రప్రజలు నిశ్చయించుకున్నారు. భారతదేశానికి దారి చూపడానికి ఆంధ్రప్రజలు, కూలీలు లేచారు. ముందుకు పోగారు. అదిగదిగో...అప్పుడే గమ్యస్థానాన్ని కూడా చేరిపోయినారు

అని కమ్యూనిస్టుపార్టీవారు ప్రచారం చేస్తున్నారు.

ఈ కమ్యూనిస్టులకు అధికారం అప్పగించితే దూసుకు, దూసుకు పులిపోట్లో తలదూర్చినట్లే అవుతుందని ప్రజలు తెలుసుకున్నారు.

తెలంగాణాలోనూ, గుంటూరు, కృష్ణా, గోదావరిజిల్లాలోనూ కమ్యూనిస్టుపార్టీవారు చేసిన తోడేళ్లను గుర్తి పోలేదు ఆంధ్రులు. కమ్యూనిస్టులు హింసకు అహింసకు అర్థాలు మార్చి గాని, వారి సంఖ్యను గాని పోట్లు మరుపలేదు పరిగణ, అలాంటివారికి పోట్లివ్వకుండా చాటుచున్నారు.

ఈ ఎన్నికలలో ప్రజాస్వామిక శక్తుల విజయం తప్పదు.

అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

వాస్తవానికి ప్రజలు ఇలా తీర్మానించారనికాని, తమదిగా నిర్ణయించుకున్నారనిగాని చెప్పే అధికారం వీరిలో ఎవ్వరికీ లేదు. ప్రజలు తీర్మానించి, నిర్ణయం ఇచ్చేవరకూ.

ప్రజలు ఇల్లా అన్నారు, ప్రజలు అల్లా అన్నారు అని వీరు ఘర్షణపడ్డం ఎందుకో, ఆ మాట చెప్పవలసిన ప్రజలకు వదలి!

ప్రజలు అప్పుడే ఒక నిర్ణయానికి వచ్చియుంటే తీర్పు యిచ్చి యుంటే కాయకులకు ఈ తీపు గుర్తు ఎందుకు? ఇంత ప్రచారం దేనికి? ఎక్కడెక్కడ్నుంచో నాయకులను, వాహనాలను, వస్తువులను తెప్పించుకోవడం దేనికి?

కర్నూలులో కూర్చుని, అగ్రనాయకులు మంత్రివర్గ నిర్మాణానికి పూనుకోవచ్చు. ప్రజల నిర్ణయాన్ని, తీర్మానాన్ని తెలుసుకొని గవర్నరు గారికి పిలుస్తారు!

* * *

"కాళ్లనికాదు మమ్మల్నే ఎన్నుకోండి" అని చేసే ప్రచారం కేవలం పాటిహాస్యమైనది. ప్రతి పక్షం వారి లోపాలను చూపినంతమాత్రాన రెండవ పక్షం లోపరహితం కాదు.

ఎన్నికలంటే వ్యయంతరలాంటివి. శిక్షణమన్నను ఎత్తివారికి పీఠ, మధ్యయంత్రాన్ని ఛేదించినవారికి ద్రాపడి. కనుక జాగ్రత్తగా శిక్షణమన్నను కాకపోతాకలేదు అని చెప్పి ప్రయోజనం లేదు. చేప కన్నులోనుంచి అంబును వదలగలవారు వారిలో ఒక్కరు లేరు అని వాదించి లాభంలేదు.

'మాయింటి కొడలిపై కే మువ్వు కాలు కదపక్కర్లేదు' అని చెప్పి మమ్మందడం పాధ్యం కాదు.

సంప్రదాయాలు, నీతి శీలం, నీ జన్మం, స్వభావం ఇన్నీ చూచుకుని గాని ఎవ్వరూ పిల్లనివ్వరు.

అదేవిధంగా ప్రజలు ఆంధ్ర రాజ్యాన్ని ఎవరికపడితే వారికి దానం చేయరు.

పున్నమాలలో తనికెళ్లని కాలు గడకాల భూమిని ఇచ్చివేయడానికి నీది భూదానం కాదు.

క్రిమిందువలనికి అవసరంలేనప్పుడు బ్రిమిందడానికిబదులు కాస్త క్రిమి చేయడానికి బ్రిమిదానమా?

చెల్లనియాపాయలను, చీళ్లలో చేరిన యాపాయలను, పెడ్డసామ్రాజ్యం చెరిసగం అనేందుకు ఇచ్చేస్తున్నా సంపత్తి దానమా?

కాబట్టి ప్రజలు ఎన్నో విచారించుకొనిగాని ఆంధ్రరాజ్య క్షేత్రాన్ని కాపాడుకున్న అయిదేండ్లు ఎవరు పాలించాలో నిర్ణయించరు.

వారేదో నిర్ణయించారని, వారేదో తీర్మానించారని వారిపక్షాన ఎవ్వరూ చెప్పవలసిరావం లేదు. ఆ మాట వారికి వదలివేయడమే మంచిది.

[illegible]

నికి కాకడానికి, సముచితమైన తీర్మానంచేయడానికి ఏది ఏమిటో ఎవరికివారు గా చెప్పుకోవచ్చును.

* * *

ఆంధ్రులకంటేముందుమళయాళీలకే భారతదేశానికి దారిచూపే అవకాశం లభించింది వారికివారు లభించడమే మిటికి? వారికేవాడో లభించింది! దేశంలో ఎక్కడబట్టినవారికి వారులుచూపుతుంటూ ఇతరులకు దారులుచూపారు.

మనకంటే ముందు భారతదేశానికి మార్గంచూపిన ఘనత మళయాళీలదే కల్గింది. అదారిగానే మనంపోతే మనకు అది అఖండగోదావరే అవుతుంది!

అయినా పిరికిపందలున్న భారతదేశంలో ఒకరికొకరు జారిచూపడం ఏమిటి? అందరికీ దారిచూపేవారు దేశం చుట్టూ వున్నారు!

* * *

భార్యను బ్లాకువారిలో ఒక వర్గం వారు కాంగ్రెస్‌లో చేరడానికి నిశ్చయించుకున్నారు. "దేశంకన్న కన్న పెళ్లాం బాగుకే కర్తవ్యం" అని వారు నిశ్చయించారు.

ఈ విధంగా నిశ్చయిస్తున్నవారు ఇతర పార్టీల్లోకూడా చాలామందివున్నారు. కాని కాంగ్రెస్‌లో చేరడానికిగాని, తమకు నిశ్చయమున్న నాయకత్వాన్ని అంగీకరించడానికిగాని వారికి మనస్కరించడంలేదు. ఈ విషయంలో ఆనందాలు తీర్చుకోదలచినవారు కమ్యూనిస్టు మధుర 'కాంగ్రెస్'కు హాజరైనవార్ని సంప్రతించవచ్చు.

* * *

కొందరు పండిట్ నెహ్రూ నాయకత్వం ప్రసరించాలని ఎక్కువ ప్రయోజన కరంగా వుంటుంది గనుక "వారు యెక్కువ కాంగ్రెసులను నెత్తిన పెట్టుకోవలసిన స్థితిలో వున్నారు" గనుక సమర్థ ప్రపంచ నాయకత్వం వహించడానికి నెహ్రూనుపంపి, తాము దేశనాయకత్వం వహించాలని అనుకుంటున్నారు.

ప్రజలుకూడా అలాగే అంటున్నారు! బహుశః ప్రధానమంత్రి నెహ్రూ గారు ఆంధ్రదేశ పర్యటనకు వచ్చినప్పుడు ఆంధ్రప్రజలే మళయాళీలన్న, తెలుగులీలన్న, పంజాబీలన్న, వారికన్న, పిరికన్న ముందుగా ఈ విషయం చెప్పి చరిత్ర ప్రసాదించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు!

అయితే భారతదేశం తరఫున, ప్రజల పక్షాన ప్రధానమంత్రిగా అనుసరిస్తున్న విధానాలనుగనా అందరూ ప్రశంసిస్తున్నారు. మరి నెహ్రూ నాయకత్వం మనకు చేకూరితే మన పాట ప్రపంచంలో వినేదాకనుక!

ఈ ప్రశ్నలు, కాంగ్రెస్ గోపాలన్, పోహన్‌సింగ్ జోషి, బగ్గెర్రా, బగ్గెర్రాలు ప్రసంగాలు చేసిన తీర్మానం కూడా ఉదయించడం ఆశ్చర్యకరంగా వుంది. ఎప్పటికైనా ఆంధ్రులు ఆంధ్రులే-విశాఖపట్నంనుంచి ఢిల్లీదాకా పరుగెత్తినా, ఢిల్లీనుంచి విశాఖపట్నం దాకా పరుగెత్తినా!

* * *

కాంగ్రెసు కుక్కకాగ్గాలాలు చేయకేదన్నారు శ్రీ సత్యనారాయణ రాజుగారు. చేసిన వాగ్దానాలను ఎంతవరకు చెల్లివన్న జేగదా ప్రశ్న. అవి కుక్కమైనా, తుక్కుమైనా ఒకటే

* * *

పరిపాలనలో చురుకుదనాన్ని ప్రవేశపెట్టడంగురించి గవర్నరు శ్రీ త్రివేదీ గారు అధికారులతో చర్చలు జరిపారు. చురుకుదనంతోపాటు తిరుగ నెహ్రూ మాణంలో కొంత కలుపుకోవడం కూడా వుంటే బయమేమిటి.

అవడి కాంగ్రెస్‌కు అధికార తీర్మానాలు

సారథ్య సంఘ పరిశీలన సమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 9 ఆవడి కాంగ్రెస్ మహాసభ సారథ్య సంఘంవారు రెండు రోజులుగా ఇచ్చట కలుసుకుంటూ, ఈ మహాసభ స్థాయిసంఘం ముందు వుంచవలసివున్న అధికార తీర్మాన వ్యయాన విశేషాలనుగురించి చర్చించారు. ఈ సమావేశం నేటితో ముగిసింది.

ఇవ్వాళ మధ్యాహ్నం పిదు గాల్గు గంటలన్నరసేపు చర్చలు జరిపి, విదేశాంగనీతి; ఆర్థికవిధానం, కాంగ్రెస లక్ష్యాలు, ఆశయాలు; వరద నివారణ పద్ధతులను గురించి మాత్రం చిత్తు తీర్మానాలను తయారుచేయగల్గారు. ఆ తయారుచేసినవి గూడా ప్రథమ పాఠాలుగా మాత్రమే వున్నాయి.

ఈ సారథ్యసంఘంవారు ఈనెల 17 18 తారీఖులలో మదరాసులో మళ్ళీ కలుసుకుంటారు అప్పుడు ఈ తీర్మానాల సమగ్రపాఠాలను తయారుచేస్తారు.

ఆవడిసభలో ప్రవేశపెట్టడానికిగాను 40 అధికార తీర్మానాలకు నోటీసులు వచ్చాయి. అందులో 12 తీర్మానాలనుగురించి ఈ సంఘంవారు పరిశీలన జరిపారు ఈ 12 తీర్మానాలు వ్యాకెట్‌లో పెట్టివచ్చాయి. ఇందులో కనీస వేతనాలను గురించి, చైనా, రష్యాలతో స్నేహాన్ని గురించి, వ్యాయసాళ కార్యనిర్వహణ శాఖల విధిజనసుగురించి, రాజ్యాంగం 31 వ అధికరణం సవరణలను గురించిన తీర్మానాలు కొన్ని ముఖ్యమైనవి ఉన్నాయి

సారథ్య సంఘంవారు స్వయంగా తయారుచేస్తున్న విదేశాంగ నీతిని [illegible] అధికారతీర్మానం [illegible]

చాలకలకాంతి శిలామూర్తాలు అభాగకంగా సిద్ధం అవుతున్నట్లు అభిజ్ఞులు పేర్కొంటున్నారు. ఈ తీర్మానాన్ని గూర్చి ఇంకా తయారైన ఇతర అధికార తీర్మానాలను గురించి, ఈ సమావేశం అనంతరం ప్రతికా విశేషులతో మాట్లాడుతూ ఈ తీర్మానాలు ప్రస్తుతం మార్గదర్శకంగా మాత్రం తయారు చేయబడినవాయని, అనంతరం వీటిని పరిగ్గా విగ్గుతేల్చి ప్రాసుకోవచ్చునని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతా అన్నారు. కాని అభిజ్ఞులు ఎవ్వరూ ఇంకా ఈ తీర్మానాల్లో మార్పులు జరగటం అంటు వుండదని, ఈరోజున ఈ సంఘంలో చర్చలు వాగ్వాదాలు లేకుండా ఏకాభిప్రాయంతో కొనసాగాయనిఅంటున్నారు.

అల్జీరియా పరిస్థితి

సౌదీ అరేబియా ఫిర్యాదు

లండన్, జన 9: అల్జీరియా ప్రస్తుత పరిస్థితి అంతర్జాతీయ శాంతి భద్రతలకు ప్రమాదకరంగా పరిణమించేటట్లు వున్నదని తమ ప్రతినిధివరం భద్రతా మండలికి తెలిపిందని ఇక్కడి సౌదీఅరేబియా రాయబారి ఇవ్వాళ ప్రకటించారు.

పారిస్, జనవరి 9: చిత్రాలవ సహజమైన రంగులలో తెలివిగా ద్వారా ప్రచారం చేయడానికి రష్యాలో జరిగిన ప్రయోగాలు ఫలప్రదమైనట్లు రష్యా టెలిపోటో పాంతికి పరిశ్రమల మంత్రి వ్యాచెలర్ కాలిమిలోవ్ నేడు ప్రకటించారు.

పాన్లాలో ఈయన ప్రాసిన వ్యాసంలోని ప్రధానవిషయములు మాస్కో టేలియా వల్లడినూ ఇటువంటి యంత్రాలు త్వరలో మాస్కోలో కెలిపోల్పబడుతాయి [illegible]

రాజాధ్యక్ష విచారణ తేలేవరకు బ్యాంకు పనివారి సమ్మె వాయిదా

—హైద్రాబాద్ సమావేశ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 9. రాజాధ్యక్ష విచారణ సంఘంవారి విచారణ ఇత్యర్థం వెలువడేటంతవరకూ సమ్మెను వాయిదా వేస్తూ కేంద్ర సమ్మె సంఘం గావించిన నిర్ణయాన్ని అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘ ప్రత్యేక సమావేశం ఇవాళ ధ్రువీకరించింది రాజాధ్యక్ష విచారణ సంఘంవారి విచారణ దర్పల్లో పాల్గొండానికీకూడ తీర్మానించింది భారత స్టేట్ బ్యాంకును ఏర్పాటుచేయడానికి యూనియనుని ప్రభుత్వం ఉద్యమించినందుకు హర్షం వెల్లడించింది

ఈసమావేశం నిన్న, ఇవాళ రెండు రోజులు జరిగింది. ఇవాళ ఆఖరు రోజున ఈబ్యాంకు ఉద్యోగుల సంఘంవారు 20 కి పైగా తీర్మానాలు చేశారు అందులో చాలాభాగం బ్యాంకులకూ, బ్యాంకు ఉద్యోగులకూ సంబంధించినవే. సంఘాధ్యక్షుడు ఎ. సి. కక్కర్ గారే ఈప్రత్యేక సమావేశానికి అధ్యక్షత వహించారు. దేశం వివిధ ప్రాంతాలనుంచి దాదాపు 850 మంది ప్రతినిధులు ఈసమావేశానికి హాజరైనారు.

కేంద్ర సంఘంవారి సమ్మె వాయిదా నిర్ణయం సముచితమయినదిగనే ఈసభవారు నిర్ణయించారు. తమ ఉద్యమంపట్ల ప్రజల సానుభూతి గతించుటకు రాజాధ్యక్ష సంఘ విచారణలో పాల్గొనడమే కారణ నిర్ధారణచేశారు. వారి విజయతీర్మానాలు వినియోగించుకోవడానికి ఇంకా అవకాశం ఇందువల్ల ప్రభుత్వానికి ఇచ్చినట్లవుతుందని వివరించారు. సమ్మె వాయిదావేయడం మాత్రమే జరిగిందనీ, రాజాధ్యక్ష విచారణసంఘంవారి తీర్పు వెలువడినతర్వాత యథాప్రకారపరిస్థితి పునః పరిశీలింపబడుతుందనీ బ్యాంకు ఉద్యోగులకు స్పష్టపరిచారు. భారత స్టేటుబ్యాంకు నిర్మాణానికి యూనియనుప్రభుత్వంతలపెట్టిన తూతూకపట్ల కూర్చం వెల్లడిస్తూ, ఆస్టేటు బ్యాంకులో చేరిపోయే బ్యాంకులలోని ఉద్యోగుల భవిష్యత్ పరిస్థితినిగురించి ప్రభుత్వం తన ప్రకటనలో ఏమీ చెప్పలేదనీ అనిశ్చయం ఇదమిత్థంగా తెల్పి ఆయా ఉద్యోగుల భయాందోళనలను నివారించ వలసిందనీ ఈసభవారు కోరారు ప్రజాభిప్రాయాలను నిజస్థితులనూ, యథాప్రకారస్థితికి భంగం రానీయకుండాటూ పార్లమెంటులో భారత ప్రభుత్వం వెల్లడించిన వాంఛనూ ఎంతకూ మాత్రమూ పాటించకపోవడం, పైపెచ్చు ఉన్న పదుపాయాలనూ, హక్కులనూ కూడా కోతి కోయడానికి ఉద్యమిస్తున్న కొందరు బ్యాంకు యజమానుల దుర్యలను ఈసభవారు గట్టిగా ఖండించారు బ్యాంకు యజమానుల ఇటువంటి దుర్యలపట్ల కాస్త నిగా పెట్టి చూస్తుండవలసిందనీ, అవసరమైతే వాటిని ఎక్కడికక్కడ ప్రతిఘటిస్తూ వుండవలసిందనీ ఈసభవారు బ్యాంకు ఉద్యోగులకు ఉద్బోధించారు. అవసరమయితే ప్రత్యక్ష దర్యకు కూడ పూనుకోవచ్చు. రాజాధ్యక్ష సంఘంవారి తీర్పు ప్రకటింపబడిన తర్వాత, అప్పటి పరిస్థితిని బట్టి, ఒకవేళ అవసరమనిపిస్తే అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘంవారిచ్చే ఆదేశాన్ని శిరసావహించడ వలసిందిగా కూడ ఈసభవారు బ్యాంకు ఉద్యోగులు సందర్శించారు

తమ తీగాదాల పరిష్కారానికి కూడ ఒక అఖిలభారత ట్రిబ్యూనలను ఏర్పాటు చేయవలసినంటూ ధీరూఉద్యోగులు వల్లడించిన వాంఛను కూడ ఈసభవారు బలపరిచారు. ధీరూ ఉద్యోగుల తగాదాలను ప్రభుత్వం పెడచెవిని పెట్టుతున్నందుకు విచారం వెల్లడించారు.

సమావేశ ప్రారంభం

హైదరాబాదు, జనవరి 9: అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘ ప్రత్యేక సమావేశం యివాళ పాయంత్రం యిక్కడి సంఘాధ్యక్షుడు ఎ. సి. కక్కర్ గారి అధ్యక్షతను ప్రారంభమయింది. సుమారు 350 మంది ప్రతినిధులు యీ సమావేశానికి హాజరైనారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మెను వాయిదావేస్తూ కేంద్రసంఘం గావించిన నిర్ణయాన్ని ధ్రువపరచుటకయి యీ ప్రత్యేక సమావేశం యేర్పాటు చేయబడింది రాజాధ్యక్ష విచారణ సంఘంయొక్క విచారణ తతంగంపట్ల సంఘంయొక్క వైఖరినికూడ యీ సమావేశంలో నిర్ణయిస్తారు రాత్రి పొద్దుపోయేవరకూ యీ సమావేశం వారు ముఖ్యవిషయాలపై ఎట్టినిర్ణయానికి రాలేదు.

స్థానిక బ్యాంకువద్ద ప్రదర్శనం

హైదరాబాదు, జనవరి 8 తమ సిబ్బంది విషయంలో ఎదురింపబడ్డ బ్యాంకు తీర్పును అమలుపరచబడవలసిందిగా వ్యక్తిపాలనను కోరడానికై మహాసభకు వచ్చిన ప్రతినిధుల్లో సుమారు 100 మంది యివాళ యిక్కడి ఒక బ్యాంకు ఎదుట ప్రదర్శనం జరిపారు.

ఈ బ్యాంకు వ్యవస్థాపకులు కాంకు తీర్పును అమలుపరచకపోవడం లోక సభలో ప్రధాని నెహ్రూ గావించిన ప్రకటనకు విరుద్ధమని ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించిన కక్కర్ గారు చెప్పారు అటువిమ్మట కక్కర్ గారు డైరెక్టర్‌లకు కలుసుకొని మాట్లాడారు. బోర్డువారు త్వరలోనే యీవిషయమై అంతిమనిర్ణయం చేయనున్నారని డైరెక్టర్లు హామీయిచ్చారు. అందు మీదట ప్రదర్శకులు ప్రదర్శనం విరమించుకొని వెళ్లిపోయారు.

పరిమిత కారణం చెప్పకుండానే 18 నెలలు సర్వీసుచేసిన ఒక ఉద్యోగిని బర్తరఫు చేసిన యింకొక బ్యాంకు వద్దకూడ యీ ప్రదర్శకులు ప్రదర్శన జరిపారు.

రాజేన్‌బాబు దర్శనార్థం ప్రజల రాక

జనసమ్మర్దంలో 20 మందికి గాయాలు

భోపాలు, జనవరి 9: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదుకు పౌరసన్మానము మేళ్వాటు చేసిన కడ ఉద్యానవనంలో క్రిక్కిరిసిన 20 మంది గాయపడినట్లు 13 మంది స్పృహతప్పిపోయింది కొంతమంది పిల్లలు కనబడలేదని తెలుస్తున్నది. క్రిక్కిరిసి కొంతమంది స్త్రీలకు గాయాలు తగిలాయి. అస్వస్థత పూరితులైన జనసమూహములు పోలీసుల కౌటలా బలయకుండు నేదించుమని ఉపన్యాసకులకు ప్రత్యేకించబడిన అవరణలోనికి ప్రవేశించి గందరగోళం చేశారు. అధ్యక్షుడు వచ్చిన కనుకనుకనే ఈగందరగోళం జరిగింది. జనసమూహములు ప్రవర్తన కోపకారణమవడంవల్ల రాష్ట్రపతి పోలీసుల రక్షణలో ఆహ్వాన పత్రము ను చదవడం పూర్తి కాగానే సభనుండి వెళ్లిపోయారు. రజత పేటికలో అర్పణ పత్రానికి పత్రపత్రము అందజేసే ఉత్సవము పూర్తి కాలేదు. ఈ పత్రాన్ని పండర్పుకుడ యేర్ప

కేంద్రప్రభుత్వాన్ని ధిక్కరించే కమ్యూనిస్టు అభ్యర్థులనుగెల్పిస్తేఫలితంఅరాజకమే

అరచేతిలో వైకుంఠంచూపించే వారిమాటలు నమ్మవద్దని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

ఆంధ్రలో కాంగ్రెసు ప్రచారం

ప్రదేశకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఆదేశం

విజయవాడ, జనవరి 7: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కల్లూరి చంద్రమౌళిగారు జిల్లా సంఘాలకు ఒక సర్క్యులర్ పంపుతూ ఆంధ్రలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని తెలియజేస్తున్నారు. సభలు, సమావేశాలు విరివిగా జరపాలనీ, జాతక ప్రదర్శనాలు, జ్ఞాపికలను పిర్పాటు చేయాలనీ, కరపత్రాల ద్వారా ముమ్మరంగా ప్రచారం చేయాలనీ, ప్రజా కాంగ్రెసు కార్యాలయంవారు ప్రచార పూర్వకాన్ని తీయాలనీ, అన్ని నియోజకవర్గాలకు పంపుటకు ఏర్పాట్లు చేస్తున్నామనీ వివరించారు.

అనంతపురం నియోజకవర్గంలో ప్రచారం

అనంతపురం, జనవరి 8 "కమ్యూనిస్టులు లేనిపోని ఆశలు కల్పించి అనేక వాగ్దానాలుచేస్తారు అరచేతిలో వైకుంఠం చూపించి ఎమయం వచ్చినప్పుడు తిరుగుబాటు చెయ్యటానికి ప్రయత్నిస్తారు కులమత భేదములను పాటించక ఈ నియోజకవర్గములోని కాంగ్రెసు అభ్యర్థినే ప్రజలు గెలిపించాలి" అని నిన్న సాయంకాలం ఇక్కడి జరిగిన కాంగ్రెసుపార్టీ ఎన్నికల ప్రచారసభలో శ్రీయుతులు నీలంసంజీవరెడ్డి, కల్లూరి సుబ్బారావు, పైడి లక్ష్మయ్య మొదలయిన వాయకులు ఉద్బోధించారు.

కమ్యూనిస్టుల నియంతృత్వ పరిపాలన అనులలోకివస్తే వ్యక్తి స్వాతంత్ర్యం నశించి అనేక కష్టనష్టములకు పిర్పి కలుపొర్లింపుతుంది. స్వాతంత్ర్యము మంటగలిసిపోతుంది. కొందరు కమ్యూనిస్టు వాయకులు ప్రచారంచేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వాన్ని ధిక్కరించితే అరాజక మేర్పడుతుంది వక్తలు కాంగ్రెసు సంఘటనకు వ్యతిరేకంగా అనేకమంది స్వతంత్రులు పోటీచేస్తే ప్రజాస్వామిక ఎన్నికలఅభ్యర్థులకు నెబ్బతినులుతుంది ప్రత్యర్థులకు విజయం చేకూరినా అప్పగించినట్లు అవుతుంది. కనుక స్వతంత్రులు - ఈ ప్రమాదాన్ని గుర్తించి పోటీనుంచి విరమింపుకోవాలని ఆ వాయకులు విజ్ఞప్తిచేశారు.

అనంతపురము నియోజక వర్గానికి ఒక క్రైస్తవ మతస్థుని అభ్యర్థిగా నిర్ణయించడం కొందరికి ఇష్టమున్నట్లు కనిపించదు. కాని, అయన యోగ్యుడు. విద్యావంతుడు కాంగ్రెసు నిర్ణయించిన వ్యక్తి. కనుక కులమత భేదములు పాటించక కాంగ్రెసు అభ్యర్థికి గెలిపించి కాంగ్రెసు ప్రభుత్వం యేర్పడడానికి తోడ్పడమని వ్యక్తులకి పదిగా వారు పోటర్లకు విజ్ఞప్తిచేశారు.

ఈ సభ చాలా ఉత్సాహంగా జరిగింది. నిన్న ఉదయం యీ సభకు ముందు పూర్తిగింపు జరిగింది.

ఈ పట్టణంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నది. వివిధ పార్టీలవారు ఒకరితరువాతి మరొకరు ఊరేగింపులు జరుపుతున్నారు. ఇంతేకాక పల్లె తమపార్టీ అభ్యర్థులకే గెలిపించ వలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

(స్వ వి.)

తిరువూరు నియోజకవర్గం

కాంగ్రెసు ఎన్నికల నిధికి విరాళాలు

తిరువూరు జనవరి 8: తిరువూరు తాలూకా బిడ్డేల గ్రామ కాపురస్థుడు పోయపాటి వెంకటరవయ్యగారు కాంగ్రెసు ఎన్నికల నిధికి 116 రూపాయల విరాళమిచ్చారు రామన్న పాలెం గ్రామ కాపురస్థుడు పెద్దిడపు వెంకటసుబ్బయ్యగారు 116 రూపాయలూ, తళ్లూడ గ్రామ కాపురస్థులు శ్రీ రామసుందరరావుగారు 30 రూపాయలు, తిరువూరు భారత మెడికల్ స్టోర్సు యజమాని శ్రీ బాలాజీ రత్తయ్యగారు 50 రూపాయలూ, సోమవరపు కృష్ణదాసుగారు 10 రూపాయలూ, కిశారు లక్ష్మీనారాయణగారు 7 రూపాయలూ వసువు చేటి సత్యనారాయణగారు 25 రూపాయలూ, మోటారు మెకానిక్ ఆగిరిపల్లి వెంకటయ్యగారు 5 రూపాయలూ కాంగ్రెసు ఎన్నికల నిధికి విరాళంగా యిచ్చారు.

బెంగాల్ కాంగ్రెస్ కార్యక్రమం

భూదాన ఉద్యమానికి అగ్రస్థానం

బంగూరా, జనవరి 6: వచ్చే ఆరు నెలలపాటు తమ కార్యక్రమంలో భూదానోద్యమానికి అగ్రస్థానం ఇవ్వటానికి పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న నిర్ణయించింది ఈ విషయం ఆచార్య భావే తెలియజేయబడ్డది. రాష్ట్ర కాంగ్రెసు శాఖలు 8 నెలలు 6 నెలలపాటు దీనికోసం శ్రద్ధా వహించి పని చేయగలవు.

దేశంలో పంటల సాగుబడి వివరాలు

న్యూఢిల్లి, జనవరి 7. వరి, జొన్న, సజ్జ, మొక్క జొన్న, రాగి ఈ పంటల క్రింద 1954-55 లో మొత్తం 12,81,42 వేల ఎకరాలలో సాగుబడి అయినట్లు అధికారులు లెక్కలు చేయించిన లెక్కలవల్ల వ్యక్తం అవుతున్నది. ఈ లెక్కల ప్రకారం ఈ సాగుబడి వేల 1958-54 నాటి కంటే 7135 వేల ఎకరాలు తగ్గింది. ఆ సంవత్సరంలో 135867 వేల ఎకరాలలో ఈ పంటలు పాడైనాయి.

స్వామి కరపత్రాజీ విడుదల

బొంబాయి, జనవరి 9: రాజ్యపరిపత్తు అధ్యక్షుడు స్వామి కరపత్రాజీ ఇవ్వాళ విడుదల చేశారు. గోవధ నిషేధోద్యమం సందర్భంలో 4-వ తేదీన తమ్మటను అరెస్టు చేసి 5 రోజులు జైలు విధించిన సంగతి తెలిసింది.

పెన్నానది వంతెన ప్రారంభోత్సవం

[1 వ పేజీ తరువాయి]

లో పెద్దరోడ్లపలక యాతలు, పిల్లకాల్వలు పూంగి రోడ్లమీదుగా ప్రవహించడం మన్నుగుమని నిలారించబడుగలవు.

మనరాష్ట్రంలో 987 మైళ్ళప్రాంతం జాతీయ రహదారిని నిర్మహించుటకు భారత్రప్రభుత్వం కూడా పూనుకున్నది. సుమారు రు. 4 కోట్ల 45 లక్షల రూపాయలు ప్రస్తుతం ఖర్చు చేయాలి పుట్టినది (యిటీవల యిచ్చిన రూ. 88 లక్షలుగాక) భారతప్రభుత్వం చేత ఒక కోటిరూపాయల పథకం మనరాష్ట్రంలో రహదార్ల అభివృద్ధికి, గ్రామీణాభివృద్ధికి నిధులు అమలుజరిగే నిమిత్తం మంజూరు చేసింది. ఇందులో ముఖ్యమైనవి పొర్లాల-శ్రీశైలంరోడ్డు, మాదేడుమిలి-చింతూరురోడ్డు.

రహదార్లశాఖ భారి కార్యక్రమం వివరించాము. వచ్చే కొద్దివంతత్సరాలలో రాష్ట్రం ఎంతో ముందుకు పోగలదని నా విశ్వాసం. దేశంలో నే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా రూపొందగలదు."

సమష్టిరాష్ట్ర ఆర్థిక సహాయ వ్యవస్థ

విభజన సమస్యపై మద్రాసులో చర్చలు

మద్రాసు, జనవరి 10: మద్రాసు సమష్టిరాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక సహాయ వ్యవస్థను విభాగం చేయాలనీ, వదా ఆంధ్ర సమస్యనుగూర్చి ఇవ్వాళ సెక్రటేరియట్ లో మద్రాసు పరిశ్రమలమంత్రి ఎం. భక్తవత్సలంగారు మద్రాసు, రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక సహాయ వ్యవస్థ అధ్యక్షులు జోబ్లిలి రాజాగారు మంత్రప్రదింపులు జరిపారు మద్రాసు ప్రభుత్వంవారు ఆంధ్ర ప్రభుత్వానికి బ్రాంచీయందు ఇవి ప్రాతిపదిక తర్పులుగా పరిగణిస్తున్నారు. రాష్ట్ర సహకారవ్యాపారం, భూమి తనఖా వ్యాపారం విడిపోయినపుడు ఈ వ్యవస్థ మనుగడకు ఎందుకు విడదీయరాదనే అభిప్రాయంలో మద్రాసు ప్రభుత్వం ఉన్నది. ఈ సంస్థ అనుమతింపబడిన పెట్టుబడి 3 కోట్ల రూపాయలు ఇందు సమష్టి మద్రాసు ప్రభుత్వం 102 లక్షలు ఇచ్చినది. 26 లక్షలు ప్రయివేటు వ్యక్తులు ఇచ్చినది ఇందులో 95 లక్షలు అప్పుగా ఇవ్వబడిఉన్నది. ఆంధ్రకు వేరే ఇటి వ్యవస్థ అవసరమనుగూర్చి ఆంధ్రప్రభుత్వము కొంతకాలంగా ఆలోచిస్తోంది.

కాంగ్రెస్ ప్రదర్శనం

13-న ప్రారంభోత్సవం

మదరాసు, జనవరి 10: భారతజాతీయ కాంగ్రెసు మహాసభ సందర్భమున తేనాంపేట కాంగ్రెసు స్థలంలో ఏర్పాటుచేయబడియున్న అఖిలభారత కాంగ్రెసు ఖాదీ వ్యవసాయ వస్త్రప్రదర్శనము ప్రారంభోత్సవమును మదరాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశంగారు జనవరి 12 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరుపుతారని ప్రదర్శన కమిటీ అధ్యక్షుడు శ్రీ యస్. వెంకట్రామన్ తెలియజేస్తున్నారు.

16-న ఆవడిలో భారత చేనేత కాంగ్రెస్ సభ

మదరాసు, జనవరి 10: అఖిల భారత చేనేత కాంగ్రెసు మహాసభ ఆవడి కాంగ్రెస్ జరిగే పట్టణమూర్తి నగరంలో కళాశాలమైదానంలోని యందు జనవరి 16 వ తేదీని కాకుండా 20 వ తేదీ జరుపుటకు యిప్పుడు నిశ్చయించబడినదని తెలుపబడుతున్నది.

శ్రీమతి రుక్మిణీదేవి

మదరాసు, జనవరి 10 యునెస్కో సమావేశానికి హాజరు కావటానికి మాంటెవిడియో బయిన శ్రీమతి రుక్మిణీదేవి నిన్న మధ్యాహ్నం విమానంలో బొంబాయిలో మదరాసు వచ్చారు.

త్యాగరాజ్య భక్తజనసభ

మదరాసు, జనవరి 10: త్యాగరాజ్య భక్తజన సభ యాభయ్యవ వార్షిక 108 సం॥ త్యాగరాజ్య ఆరాధన మహోత్సవములు తేదీ 11 వ తేదీ సా. 6 గం॥ నుం॥ 27 వి॥ బంబళేశ్వరరావు అగ్రహారంలో జరుగుతాయి రాజాజీ జరిపెదరు. వ్యా॥ వి. ఎస్. వి. అయ్యర్ గారు అధ్యక్షత వహిస్తారు.

(యు. పి. ఐ. వి-ఎస్. వి.)

కొవ్వూరు జర్నలిస్టుల సంఘ ఎన్నికలు

కొవ్వూరు, జనవరి 9: కొవ్వూరు జర్నలిస్టుల సంఘం వారు ఇటీవల తమ కార్యవర్గ సమావేశం 1955-56 సంవత్సరమునకు శ్రీ గోపరాజు రాజన్న (హిందూ విలేఖరి) అధ్యక్షులుగాను, శ్రీ కనిపారపు విశ్వనాథశర్మ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ విలేఖరి) కార్యదర్శిగాను, శ్రీ కొత్తపల్లికోట వెంకటరమణారావు "ఆంధ్రప్రభ" విలేఖరి) కోశాధికారిగాను ఎన్నుకొన్నారు. వ్య. వి

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జనవరి 8: కృష్ణానది ఆనకట్టపు 8 20 అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తున్నది.

మణిపూర్ లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ

అశోక్ మెహతా హెచ్చరిక

బొంబాయి, జనవరి 9: ప్రజాసోషలిస్టు పార్టీవారు, ఇవాళ జరుపబోయిందని బడిన "మణిపూర్ దినం" సందర్భంగా దేశంలో పలుచోట్ల సభలు జరిపారు.

ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు అశోక్ మెహతా బొంబాయిలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ మణిపూర్ లోనూ, దాగా ప్రాంతంలోనూ ప్రజాస్వామిక పునరుద్ధరించి, శాస్త్రీయాయుత ప్రభుత్వం నెలకొల్పకపోతే, అక్కడి ప్రజలకు ఇండియాపట్ల విశ్వాసం సడలి దేశంనుండి వారు విడిపోవడానికి ఉద్యుకులు కాగలరని హెచ్చరించారు. అక్కడి ప్రజలలో పిర్పడ్డ నిస్పృహను కమ్యూనిస్టు దాగా దిని యోగించుకొని తమ కార్యకలాపాలు సాగించుకుంటున్నారన్నారు.

పూణాలో ఎస్. ఎం. జోషీ ప్రసంగిస్తూ మణిపూర్ పట్ల భారతప్రభుత్వ వైఖరి ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధంగానూ, ప్రమాదాస్పదంగానూ ఉన్నదని విమర్శించారు.

ఇవాళ ప్రజాసోషలిస్టులఆధ్వర్యాన పలుచోట్ల జరిగిన సభలలో మణిపూర్ వ్యవహారాల గురించి వక్తృత్వాలు జరిపి ప్రజలకు సత్వర పరిస్థితులను తెలియచేయాలని తీర్మానాలు చేశారు.

మణిపూర్ శాసనసభను పునరుద్ధరించి బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొల్పాలని కొన్నాళ్లుగా ప్రజాసోషలిస్టుపార్టీవారు ఉద్యమం ప్రారంభించి నప్పటి నుండి మొత్తం వెయ్యిమంది వరకూ అరెస్టయినట్లు మహారాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీకి ఎస్. ఎం. జోషి చెప్పారు. (పి టి ఐ)

పరారీ అయిన ఇద్దరు బ్రిటిష్ ఉద్యోగులు

మాస్కోలో ప్రచారశాఖకు సలహా లిస్తున్నారట

లండన్, జనవరి 9: మూడు సంవత్సరాలక్రితం హఠాత్తుగా అదృశ్యమైపోయిన గైబర్జెస్, డోనాల్డ్ మెక్లీన్ అనే ఇద్దరు బ్రిటిషు రాజకీయవాదులు మాస్కోలోని విదేశీ వ్యవహార శాఖకు సలహాదారులుగా పనిచేస్తున్నారని లండన్ పత్రిక "సండే పిక్టోరియల్" తేదీ నివేదించిన యాన్ని ధృవీకరిస్తూ, ఈ వ్యక్తులు ఇద్దరూ ప్రేగ్ మీదుగా మాస్కోకు పలాయనచేయుచున్నదీ ఇటువెళ్లక మీదటేస్తున్నదీ బ్రిటన్ విదేశాంగశాఖకూ, పార్లమెంటు సభ్యులలో కొందరికీ కూడా తెలుసునని వ్రాశారు.

తెలిసికూడా బ్రిటన్ విదేశాంగశాఖ ప్రదర్శిస్తున్న మౌఖాన్ని గర్హిస్తూ లోగడ ఒక వ్యక్తి ఈ పరారీఅయిన ఇద్దరిగురించి ఆరాలుతీసి వారు చేసి తెలుసుకున్న విషయాలను బట్టి చేయకుండా విదేశాంగశాఖ అడ్డుకుంటిని వాటి ప్రకటన నిలిపివేయించిందని ఈ పత్రిక ఆరోపించింది.

(యు. పి. ఐ. వి-ఎస్. పి)

కాంగ్రెస్ అభ్యర్థి విజయం

(1 వ పేజీ తరువాయి)

గాని నరసింహమూర్తి (స్వతంత్ర)

తాడేపల్లిగూడెం: శ్రీ వెంకట్రావు పరాజయం (కాంగ్రెసు) శ్రీ పంబూరి (నిజాంపరాలు) కాంగ్రెసు రిజర్వుడు), శ్రీ మేకలపాటురాజా (కమ్యూనిస్టు రిజర్వుడు), శ్రీ కళుపూడి సత్యనారాయణరెడ్డి (కమ్యూనిస్టు), శ్రీ జాన్ పాలేశ్వరరావు (స్వతంత్ర).

విజయవాడలో పోటీ చేసేఅభ్యర్థులు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, జనవరి 10: రేపు జరిగింది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు:—

విజయవాడ (దక్షిణ): శ్రీ జి. యం. కాశీనాథ్ (జనసంఘం), శ్రీ టి. విశ్వనాథం (కమ్యూనిస్టు).

విజయవాడ (ఉత్తర): శ్రీ బూరాడపీతారామయ్య (కమ్యూనిస్టు)

నందిగామ: శ్రీ కోదండరామయ్య (కమ్యూనిస్టు), శ్రీ కె. చంద్రరావు (స్వతంత్ర), శ్రీ యం. నాగయ్య (స్వతంత్రం).

తిరువూరు: శ్రీ యస్. వీరభద్రరావు (కమ్యూనిస్టు).

కంచికచర్ల: శ్రీ తూనాబులాపెడ్డి (స్వతంత్ర), శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావు (కమ్యూనిస్టు), శ్రీ పల్లపోతు రామకాశం (కాంగ్రెసు).

అయిదు నియోజకవర్గాలలో శ్రీజిందివారు పోటీచేస్తున్నారు విజయవాడ (దక్షిణం) అయ్యదేవర కాళేశ్వరరావు (కాం), జి వెంకటేశ్వరరావు (కమ్యూ), వి వెంకటేశ్వరరావు (జనసంఘం), భూపతి కోటేశ్వరరావు (పి. ఎస్. పి.) మూలపాటి తులసీరావు (స్వ) గారలు.

విజయవాడ (ఉత్తర)-మరుపిళ్ళ చిట్టి (కాం), తమ్మన పోతరాజు (కమ్యూ), కోడూరి వెంకటేశ్వరరావు (జనసంఘం) కె. మాదాక్ (స్వ) గారలు.

తిరువూరు-పేట బాపయ్య (కాం), పేట రామారావు (కమ్యూ) గారలు.

నందిగామ-కె. వెంకటేశ్వరు (కాం), పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యూ) గారలు.

కంచికచర్ల-మూగంటి రామయ్య, (కాం), జానిరెడ్డి రామారావు (కమ్యూ), పిరిపెండ్ల వెంకటసుబ్బయ్య (స్వ) గారలు.

కమ్యూనిస్టుగార్లు నామినేషన్ల ఉపసంహరణ

రాజమండ్రి, జనవరి 9: శ్రీ చిట్టూరి జాగధీశ్వరం (కమ్యూనిస్టుగార్లు) పామర్రు నియోజకవర్గం నుండి- శ్రీ పిళ్ళిక శారదాంబ (కమ్యూనిస్టుగార్లు) అనువారిసుండి తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకొన్నారు. (స్వ. వి.)

ఘరాడుచోట్ల ముఖాముఖి పోటీ

కొవ్వూరు, జనవరి 9: కొవ్వూరు రిటర్నింగు ఆఫీసర్ కె. వి. సుబ్రహ్మణ్యం కొవ్వూరు రిజర్వు స్థానానికి జాతీయ కేసుల వాకులుచేసిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ జోళ్లి చిత్తరంజన్ పై తేదీన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించి, అతని నామినేషనును రిజర్వు స్థానానికి అంగీకరించారు.

ఈ తేదీన నామినేషనుల పరిశీలన సందర్భంలో కొవ్వూరు రిజర్వు కె. ఎస్. పి అభ్యర్థి టి. వి. రాఘవులు గారు, జోళ్లిచిత్తరంజన్ గారు స్వీకృతులని, ఆయన నామినేషన్ చెల్లదని అభ్యంతరం తెలిపారు. దానిని యారోజాన పునః పరిశీలించి, కమ్యూనిస్టు అభ్యర్థి, కాంగ్రెసు, 1948 పిటర్ల జాబితా ఆయన పెద్యాల్లు సులానికి చెందినవారని రుజువు చెస్తున్నదని అభ్యంతరాన్ని శ్రీ టి. వి. రాఘవులుగారి తరపున మాజీ ప్రధాన శ్రీరాములుగారు, చిత్తరంజన్ గారి తరపున టి. కె. విశ్వనాథంగారలు వాదించారు.

అత్తిలి నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వాపసు చేసిన కొనుమల్లి సత్యనారాయణగారి అభ్యర్థిత్వాన్ని ఎన్నికల నిబంధనలు పరిశీలించి వాపసు చేయనందు న 7 వ తేదీన త్రోసి పుచ్చారు.

అత్తిలి, పోలవరం, తణుకులలో కాంగ్రెసు, కమ్యూనిస్టుల అభ్యర్థుల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది.

నరసారావుపేటలో ఉప సంహరణాలు

నరసారావుపేట, జనవరి 8: ఆయా నియోజక వర్గాలలో శ్రీజిందివారు తమ నామినేషనులను ఇంతవరకు ఉపసంహరించుకున్నారు. నరసారావుపేట - శ్రీ కొరిటాల రత్తయ్య (కమ్యూ. గా స్థానానికి), మాచెర్ల - శ్రీ గుర్రం పాపిరెడ్డి (స్వ); సురజాల - శ్రీ చెరుపూరి శ్రీనివాసరెడ్డి (స్వ) వినుకొండ-శ్రీ ఎస్. ఆంజనేయులు (కమ్యూ) మూరుగుడు శ్రీ ఆంజనేయులు. (స్వ.వి)

చీరాల, బాపట్లా పోస్టాఫీసు నామినేషన్లు

చీరాల, జనవరి 10: స్థానిక రిటర్నింగు ఆఫీసర్ ఎస్ భగవరాజాగారు చీరాల, పొన్నూరు, బాపట్ల నియోజక వర్గాలకు జాబితాలైన నామినేషనులన్నీ సక్రమంగా ఉన్నవని 7 వ తేదీన ప్రకటించారు.

నరసాపురం

నరసాపురం, జనవరి 8: శ్రీజిందివారు ఆయా నియోజకవర్గాలనుండి నామినేషనులను నిన్న ఉపసంహరించుకున్నారు. నరసాపురం - శ్రీ కె. గోపాలరావు సత్యనారాయణ, శ్రీ పోరిబాబు రాయణమూర్తి, పాలకొల్లు - శ్రీ కె. పాత్ర నాగయ్య, శ్రీ డి. చిన్నపుల్లయ్య, శ్రీ గోపరాజు, శ్రీ ఉద్దరాజు రామలింగం ఉండి—శ్రీ తుద్దరాజు రామం.

కలకత్తా ఓడల కంపెనీలో సమ్మె

పనివారి తొలగింపు పలితం

కలకత్తా, జనవరి 10: కలకత్తాలోని ఒక ఓడల కంపెనీ పనివారు కొందరు కలకత్తా, అక్కడక్కడ నిన్న కాత్రి సమ్మె ప్రారంభించారు. పనివారిలో కొందరిని తగ్గించివేసినందుకూ, తమ యూనియన్‌నూ, వారికి కొన్ని సమస్యల పాలకవర్గాన్నీ యజమానులు గుర్తించనందుకు నిరసన 'ప్రకటిస్తూ వారు సమ్మె ప్రారంభించారు. యూనియన్‌కు కార్యదర్శి గానున్నూర్ గిలానీ పనిలో అరెస్టయినట్లు తెలుస్తున్నది.

జెకోస్లోవేకియా పారిశ్రామిక ప్రదర్శనం

బొంబాయి, జనవరి 10: జెకోస్లోవేకియా పారిశ్రామిక ప్రదర్శనం బొంబాయి. శ్రీ జనవరి 4 వ తేదీన ప్రారంభం అవుతుంది. దేశీయ పరిశ్రమలకూ భారీ పరిశ్రమలకూ సంబంధించిన వివిధ యంత్రాలూ, పరికరాలూ ఇందులో ప్రదర్శించబడతాయి. (యు. పి. ఐ)

అమాయక యువకులచేత దురంతాలు చేయించిన పార్టీ

మాజీ కమ్యూనిస్టు విశిత విమర్శ

మదనపల్లి, జనవరి 7: "కమ్యూనిస్టు పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించిన మొదటి నెలలో కాంగ్రెసు ప్రభుత్వంతో పనిచేస్తామని మొదటచెప్పి ఆ తరువాత కాంగ్రెసూను ఘోరీగా అభివర్ణించి నిప్పుకణికలుగా తమ పాకు రెత్తిండి కమ్యూనిస్టుపార్టీ అమాయకులైన రైతుకూలీ, యువకులను చెర్చి దురాలను పిర్పాటుచేసి దౌర్జన్యాలు చేయించింది" అని మదనపల్లి నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి శ్రీ కాటాకొండ నరసింహారెడ్డిగారు ఇటీవల యిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో అన్నారు. శ్రీ నరసింహారెడ్డి తాగిన కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు.

ఆ పార్టీ కార్యవిధానాలతో విసిగి పార్టీనుంచి బైటికి వచ్చినట్లు స్వతంత్ర అభ్యర్థిగా ఈ నియోజక వర్గంలో పోటీ చేస్తున్నారు.

మదనపల్లి నియోజక వర్గములోని కుక్కల కాపనపల్లి గ్రామమునకు ముగ్గురు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ టి. యం. కుటారి పోలాకృష్ణయ్యగారు, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా మాజీ కాపన సభ్యుడు శ్రీ డి. పి. తాతయ్యగారు, స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ కాటాకొండ నరసింహారెడ్డిగారు తమ నామినేషనులను వాపసులు చేసినది మొదలూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. యీ నియోజకవర్గములో మొత్తం 58194 మంది పోటర్లున్నారు. ఇందులో 29826 మంది పురుషులు, 28368 మంది స్త్రీలు వున్నారు.

కాంగ్రెసువారైనా, గ్రామగ్రామానికి సంప్రదింపులుచేసి, పథిలు జరిపి, గ్రామస్థులకు కాంగ్రెసు సంక్షేమమును అందచేసి తమ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించి, రాష్ట్రములో కుక్షిరమైన ప్రభుత్వము ఏర్పాటుచేసి రాష్ట్ర శ్రేయోభివృద్ధికి పాటుపడవలెనని విజ్ఞప్తి చేస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీవారు కూడా గ్రామాలలో పథిలు పరూపేశములు జరిపి, కమ్యూనిస్టుపార్టీ మీదపార్టియానీ కమ్యూనిస్టు అభ్యర్థిని గెలిపించిన యెడల, రైతు, కూలీల రాజ్యము నెలకొల్పి పేదల సొత్తాన్యానికి పుచారులు చేయుటకు వీలవుతుని ప్రచారము సాగిస్తున్నారు.

స్వతంత్రఅభ్యర్థిగా పోటీ చేయుచున్న శ్రీ రాటకొండ నరసింహారెడ్డి గారు కూడ తమ ప్రచారమును చురుకుగా సాగిస్తున్నారు ఇటీవలకు వారు ఇచ్చట జరిపిన ఒక సమావేశములో వారు మాట్లాడుతూ తాము యిదివరలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా ఉన్నప్పుడు ఆపార్టీ చేసిన ఘోరకృత్యాలను గురించి విపులముగా చెప్పారు. కమ్యూనిస్టుపార్టీ అరాచకతలో కైవశంచముగూడి స్వతంత్రం వచ్చిన తొమ్మిదవ నెలలో నే నెహ్రూ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారమిస్తామని చెప్పి, మూడు నెలలైనా మగిసుకనే నెహ్రూ ప్రభుత్వము ఫాసిస్టు ప్రభుత్వమని, నెహ్రూ భారతికి దాంగ్ కైపేశ్ అందులకు నెహ్రూ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి తుపాకులు ఎత్తుతున్నామని, పోరాటమునకు పూనుకున్నారు. పార్టీ వ్యతిరేకులను చంపటము, వారి ఇళ్లపట్ల దాడి చేయటము, వారి పాములు తీసుల నెలటము, పశువులు కొట్టాలకు విష్పు పెట్టడము, ముసుగులు తీసివేయడం, పంటలు పాడుచేయడములాంటి కార్యక్రమాన్ని కాయకార్యక్రమములు జరిపారు. పార్టీ కార్యదర్శి నాగిశెట్టి విశ్వనాథం కరి శ్రీనివాస అర్జులస్వామి ప్రభృతులుచిందు పాల్గొన్నారు.

పట్టణంలోని వివిధ హోటలకు చెందిన కాంగ్రెసు-యువజన కాంగ్రెసు-జాతీయ యువజనసమితి కార్యకర్తలు పరస్పర సమావేశ సంధీయులు మొదలగువారు సుమారు 400 మంది వారి వారి పైళ్లపై త్రివర్ణపతాకాలు కలుకరించుకొని కాంగ్రెసు ఐక్యసంఘటన అభ్యర్థి డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు గారికి పోటు యివ్వవలసినదిగా ప్రజలను ప్రభావితుస్తూ, రాజమండ్రి పట్టణంలోని అన్ని వీధులలోనూ తిరిగి ప్రచారం చేశారు పూర్తిగింపులో పాల్గొన్న యువకులలో చాలమంది కార్మిక కుటుంబాలకు చెందినవారూ విద్యార్థులూను!

(స్వ. వి.)

తూర్పుగోదావరిజిల్లాలో ఐక్యకాంగ్రెస్ ప్రచారం

అమలాపురం, జనవరి 8: కళా వెంకట్రావుగారు కొత్తపేట నియోజకవర్గములోని ప్రతిగ్రామానికి వెళ్ళి పనూపేశములు జరిపి వచ్చే మొన్నటి రోజులలో తమను గెలిపించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 1937, 1946 సంవత్సరాలలో వెంకట్రావుగారు మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయి పనిచేసారు అమలాపురం అయన నియోజకవర్గములోని ప్రాంతాలు. తన నియోజక వర్గములో ఎన్నికలప్రచార కార్యక్రమం తొలిదశ్యటనకు పూర్తి చేసుకొని ఎన్. రామచంద్రరాజాగారు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొయ్యూరు నియోజకవర్గములో విస్తారంగా పర్యటిస్తున్నారు. బలెండ్ పోలవరం ప్రాంతంలోని 11 గ్రామాలలోనూ, పట్టిసీమపురు, కందికుప్ప, దొంతికుర్రు, గెడ్డపల్లి, పడమటపల్లి, కాశీచెరువు, ఉప్పూడి, కొయ్యేరు మొదలయిన గ్రామాలలో నిన్నటి రోజు వారిద్దరూ పర్యటించారు. ఇవాళ కూడా వారి ప్రచార కార్యక్రమము సాగిస్తున్నారు.

ఈ ప్రాంతం నుంచి ఐక్య కాంగ్రెసు సంఘటన అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారందరూ ఈ నెల 8, 7 తేదీలలో కరూ పేశ్ ఐక్య కాంగ్రెసు సంఘటన అభ్యర్థుల విజయానికి తోడుదమిచ్చే పనుపై చర్యలను గురించి చర్చించారు.

వెంకట్రావుగారు అమలాపురం పట్టణకాంగ్రెసు కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తూ 'ఐక్య కాంగ్రెసు సంఘటన అభ్యర్థుల విజయానికి కృషి చేయవలసినదిగా వారిని అభ్యర్థించారు వెంకట్రావుగారు ఈ నెల 17 వ తేదీన మద్రాసు వెళ్లి అఖిల కాంగ్రెసు సభలలో పాల్గొని తిరుగుతారు. ఆ తరువాత, రాజోలు, అమలాపురము ప్రాంతాలలో అయన పర్యటిస్తారు శ్రీనివాస అర్జులస్వామి ప్రభృతులిందు పాల్గొన్నారు.

రాజమండ్రిలో ఎన్నికల ప్రచారం

రాజమండ్రి, జనవరి 9: ఈ నెల 11 వ తేదీ ఉదయం 9 గంటలకు యీ పట్టణాని కంతకూ మధ్యగానూ ఎక్కువ దూరంగానూ వుండే కోటగుమ్మమువద్ద కాంగ్రెసు ఐక్యసంఘటన అభ్యర్థితాలూకు కేంద్ర ఎన్నికల కార్యాలయం ఏర్పరచబడింది. పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎలమూరి పోతిరాజు జాతీయజండా నెత్తురి పని కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు శ్రీయం. వి కాస్త్రియం. ఎం. పోతుమందరం శ్రీఅరవపల్లి వెంకటస్వామి కేంద్ర నియోజకవర్గంలో తమ అభ్యర్థిత్వం యివ్వలేదన్న విచారం ఏమాత్రం లేదనీ, కాస్త్రిభవిష్యత్తు శ్రేయస్సుదృష్ట్యా, తాము వ్యవహరించదలచామనీ' అక్కడ యితరులతోటి కూడి కాంగ్రెసువాదులు వ్యవహరించాలనీ విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రలో గవర్నరు సంచారం ప్రారంభం

కర్నూలు, జనవరి 9. గవర్నర్ పి. ఎస్ శ్రీ దేవదాసుగారు ఈ రోజు హాయంత్రం ఇక్కడనుం

రాజమండ్రి, విజయవాడ, మద్రాసు, హైద్రాబాదు పీలువు

కవిరాజ పండిత ఉద్గ్రంథ తత్త్వజ్ఞ, వైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాత 'నవరత్న కల్ప' కవి పెట్టినవాడు. ఇండియా లో ముఖ్యపట్టణాలకు ప్రతి నెల విచ్చేసేవాడు.

సంప్రదింపుప్రదేశాలు, గంటలు

రాజమండ్రి
ప్రతినెల 11 తేదీ
మూడవరోజు హిందూ హోటల్, శాంతి థియేటర్, ఫోన్: 22 A

విజయవాడ-2
ప్రతినెల 12, 13 తేదీలు
పెద్దకం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్. ఫోన్: 286

మద్రాసు
ప్రతినెల 14, 15 తేదీలు.
అంబాసిడర్ హోటల్, 251, జాంబజార్ రోడ్డు. ఫోన్: 86923

హైద్రాబాదు
ప్రతినెల 27 తేది
షాజహాన్ హోటల్, కింగ్ కోఠీరోడ్. ఫోన్: 5591

ఉ॥ 7-30 నుండి మ॥ 12.30 వరకు సా॥ 4-0 నుండి రా॥ 7.30 వరకు, వారిని స్వయముగా కలవగోరి వైద్య సలహా పొందుడు.

"నవరత్న కల్ప" వాడండి

నవలు, రత్నము, ముత్యము, పగడము, వజ్రము, గోమేధికము, నీలము, నీలమణి, వగైరా కొమ్ముది విలువగల్గిన గలవివి

గుండె జబ్బులకు	పిచ్చికి
వరమాల బలహీనతకు	అతిమూత్రమునకు
అతిధీ వ్యాధులకు	మూర్ఛకు
రక్తవికారములకు	మొలలు, తిమ్మిరులకు

శాశ్వతముగా పోవుటకు వాడండి. అరోగ్యమును చేకూర్చడానికి దీని కిదియే సాటి

ఢిల్లీ, విశాఖపట్నం, బెంగుళూరు, మైసూరు, కోయంబత్తూరు, మదురై, తిరువాన్కూర్ సేలం, కాలికట్టు, అలప్పి, కొట్టాయం & ఎర్నాకులం క్యాంపులు ఆంధ్రులకు ఉచితవిందే వేదకుడు వ్రాయండి!

The Manager, NAVRATNA KALPA PHARMACY Jullundur City, (India Grams Navratna' Phone 401



అన్నదేవర పేటలో వెనుకబడినవారుల కార్యకర్తల పనూ పేరం జరిగినప్పటి చిత్రం.



అన్నదేవర పేటలో జరిగిన పశ్చిమగోదావరిజిల్లా రజక మహాసభ చిత్రం ఆవుల గోపాలకృష్ణయ్య గారి, ఉరిటి రామయ్య, జ. అప్పలస్వామి, పి ఎత్తయ్య, డి. కోటేశ్వరరావుగారలు పాల్గొన్నారు.

అస్సీరియా ప్రాచీన సభ్యతా చిహ్నాలు

బయటపడిన వైనం

బాగ్దాద్, జనవరి 9: అస్సీరియా సామ్రాజ్యం రాజధాని ఉరుక్ నిద్ద పురాతన సామ్రాజ్య సభ్యతను తెలియజేసే కొన్ని ఫలకాలను జర్మన్ పురాతత్త్వజ్ఞులు త్రవ్వి పైకితీశారు. ఇవి క్రీస్తుకు పూర్వం 8500 సంవత్సరాల నాటివిగా భావించబడుతున్నవి. ఈ సందర్భంలో పేరికి బాబిలాన్‌కు క్రీ॥ పూ॥ 722 705 లో పాలించిన రెండవ సార్గాన్ రాజు స్వారక చిహ్నాన్ని గూడా కనిపెట్టారు. ఇప్పుడు దొరికిన ఈ ఫలకాలను తర్జుమా చేస్తే ఉరుక్, అస్సీరియుల పూర్వసభ్యత ఎటిదో అర్థం అవుతుందని ఈ శాస్త్రజ్ఞుల భావిస్తున్నారు. ఈ విషయాన్ని ఇరాక్ పురావస్తుశాఖ డైరెక్టరు డా॥ నాజీ అసీక్ నేడు వెల్లడిచేశారు.

నంటకే కొనండి! అమ్ముడుపడుచున్నవి లాభం పొందండి!!

4-వ కల్లికోట కాలేజి రాఫిల్

(ఒరిస్సా ప్రభుత్వపు అధికారం పొందినది.)

టిక్కెట్టు 1-కి రు. 1/- — ముగింపు తేది 15-1-55

అర్థరుయిచ్చిన ప్రతి 6 టిక్కెట్లకు 1 టిక్కెట్టు ఉచితం.

డ్రాలో చేర్చుకొనుటకు ఆఖరు తేది 10-2-55

7-వ బారాబటి స్టేడియం రాఫిల్

టిక్కెట్టు 1-కి రు. 1/- — 6 టిక్కెట్లు రు. 5/-

డ్రాలో చేరుటకు ఆఖరు తేది 8-2-55

బిగ్ గ్రాండ్ నేషనల్ '55

టిక్కెట్టు 1-కి రు. 14/-

డ్రా తేదీకి ముందుగా హెడ్ ఆఫీసు రసీదు పొందుటకు 27-1-55

6 టిక్కెట్లు రు. 70/-లకు పొందవచ్చును

సరాసరి రసీదుకు రు. 1/4. అదనము. పోస్టు ఆర్డరు పెట్టుటకు 8 వారాల్లో కాగలదు. ఏజెంట్లు కావాలి.

ఇంగ్లీషులో దక్షిణఇండియా చీఫ్ ఏజెంటుకు వ్రాయండి.

ఆర్ ఎస్ బాబు, చీఫ్ ఏజెంటు,

72, లింగిచెట్టివీధి, మద్రాసు-1. & 10, సింగరాచారివీధి, మద్రాసు-5

ఎక్కువ అలసిన మీదట....



అతి స్వల్పధరలో తక్కిన పానీయములకన్న మిక్కిలి సేదదీర్చునది

తేనీరు

మన జాతీయ పానీయము

అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సహకారం

రాష్ట్రపతి రాజేన్ బాబు ఉద్బోధ

భోపాలు, జనవరి 9: ప్రజల జీవితప్రమాణమును హెచ్చించడానికి, దేశంలో అనేక ప్రాజెక్టులు నిర్మింపబడుతున్నవి. ఈ కార్యక్రమాల ఆశయము సర్వోదయమే ఇంతవరకు కలిగిన ఫలితాలను బట్టి శ్రేయోరాజ్యానికి మంచి పునాదులు వేయబడినవనే నమ్మకింనాకు యేర్పడింది' అని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ యీవేళ యిక్కడి అన్నారు ఈ అభివృద్ధి కార్యకలాపాలను అమలు చేయడంలో ప్రజలు తోడ్పడుతూ ఉండాలని హెచ్చరించారు.

ఇక్కడి బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు:

స్వాతంత్ర్యం చేకూరిన తరువాత మనం సాధించిన ఘన విజయాలు ప్రపంచంలో మన ప్రతిపత్తిని హెచ్చింపజేశాయి ఈ కార్యక్రమాలను అమలు చేయడంలో ఆసక్తి ఇరవై కోట్ల కంటె మనం మిన్నగా వున్నాము. చాలామంది విదేశీయప్రముఖులు స్వల్ప కాలంలో మనం సాధించిన పనిని మెచ్చుకున్నారు ప్రజలు నిరంతరంగా కృషిచేయడంవల్లనే ఫలితాలు ప్రోత్సాహకరంగా వున్నాయి. కాంతింగ పనిచేసే అవకాశం వున్నట్లయితే దేశం యింకా అభివృద్ధి రూపగలుగుతుంది".

గాంధిమహాత్ముని శాంతి సందేశమును దేశదేశాలకూ వ్యాపింపజేయాలని అధ్యక్షులు ఉద్బోధించారు

స్త్రీ విద్యా ప్రాధాన్యం

'మన రాజ్యాంగ విధానంద్వారా స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు లభించినవి. కనుక స్త్రీ విద్య యిప్పటికంటె మరింత యిప్పుడు ముఖ్యమవుతున్నది' అని అధ్యక్షుడు ఈ ఉదయం ఇక్కడి సరోజినీదేవి కన్యా విద్యాలయానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

'ఇతర దేశాలలో చాలాకాలం పోరాడినతరువాత గాని స్త్రీలకు హక్కులు చేకూరలేదు. కాని మన దేశంలో కనీసంకూడా వారికి హక్కులు చేకూరినవి. రాజ్యాంగ రచనా సమయమున స్త్రీలకు పురుషులతో సమానమైన హక్కులు యిచ్చేసూత్రానికి యెవ్వరూ ఆటంకం చెప్పలేదు. జాతీయోద్యమ ప్రారంభము నుండి గాంధిమహాత్ముడు మహిళలను బిచ్చిక సేవికలుగా చెప్పుకుని వారికి కష్టమైన పనులు పురమాయించడమే యిందుకు కారణము. ఈ విధంగా స్త్రీలకు అనుకూలమైన వాతావరణం యేర్పడింది.

'ఈ మహిళా కళాశాలకు శ్రీ॥ శ్రీమతి సరోజినీనాయుడు పేరు పెట్టడం చాలా సముచితంగా వున్నది. స్వాతంత్ర్యానికి ఆమె తీవ్రమైన కృషి చేసింది. ఈ కళాశాల విద్యార్థినులు ఆ మాతృమూర్తి సుగుణములను అలవరచుకుంటారని ఆశిస్తున్నాను.

ముఖ్యమంత్రి డా॥ కర్మ రాష్ట్రపతిని ఆహ్వానిస్తూ ప్రజాప్రభుత్వం యేర్పడిన తరువాత రాష్ట్రంలో విద్యాభివృద్ధికి జరుగుతున్న తీవ్రకృషిని వివరించారు.

కొండజాతులకు ఉద్బోధ

దేశంలో నూరివపరిస్థితులను పూర్తిగా ఉపయోగించుకుని, కొండజాతి ప్రజలు తమ అక్కడ, కొండజాతి అభివృద్ధికి దేశం కోవాలని రాష్ట్రపతి ఈవేళ యిక్కడి ఉద్బోధించారు.

'రాజ్యాంగ విధానంద్వారా మన దేశంలో అందరికీ సమాన హక్కులు యేర్పడినవి ఈ ముఖ్య విషయమును మనం అర్థం చేసుకోవాలి. పరిస్థితుల పత్తిడివల్ల అభివృద్ధి అయ్యే అవకాశము కొంతమందికి లేకుండా పోయింది ఈ తరగతులను వెనుకబడిన తరగతులని అంటున్నారు. దేశానికి స్వాతంత్ర్యం చేకూరినతరువాతి యిలావుండే వీలులేదు ప్రజాస్వామ్యంలో పాలకులకు పాలితులకు భేదం తొలగవలసి వున్నది. పాలకులు పాలితులు సమానులు గావుంటే లక్ష్యంవైపు భారతదేశం పురోగమిస్తున్నది

అధ్యక్షునికి గాండుల ఆహ్వానము

జాదాపు 10 మంది గాండ్ జాతి ప్రజలు అధ్యక్షునికి చరిత్రాత్మకమైన భోజనం పూరులో ఘనమైన స్వాగతం యిచ్చారు. ఈ గ్రామం భోపాలుకు 20 మైళ్ళ దూరంలో వున్నది. ఇక్కడ ఒకగొప్ప శివాలయము ఒక పెద్ద సరస్సు యొక్క శిథిలాలు వున్నవి. ఈ గ్రామంలో అధ్యక్షుడు ఊరేగినప్పుడు గాండ్లు, స్త్రీలు, పురుషులు, పిల్లలు చిత్ర విచిత్రమైన ఉడుపులు ధరించి త్రోవకిరువైపులనిల్చి అధ్యక్షునికి స్వాగతం చెప్పారు.

ఇక్కడి దేవాలయంలోని లింగం 7½ అడుగుల ఎత్తుగావున్నది. ఇది 12, 18 శతాబ్దాలలో నిర్మించిన దేవాలయం. అప్రతిమానమైన శిల్పసంపదల దేవాలయం. ఏకారణంవల్లనో గాని దాని నిర్మాణము అసంపూర్తిగా వున్నది.

ఈ దేవాలయంలో అధ్యక్షుడు పూజచేశారు పూజాసమయమున శంఖధ్వనులు, దేవాలయగంటల మ్రోతలు బాగా వినిపించినవి. 7 గురు పండితులు పూజచేశారు. పండితులకు పంచడానికిగాను అధ్యక్షుడు 100 రూపాయలు యిచ్చారు.

పెప్సూ కొత్త ముఖ్యమంత్రి

పాటియాలా, జనవరి 9: కర్నల్ రఘుబీర్ సింగ్ ప్రమాణస్వీకారం చేసిన పెప్సూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా శ్రీ బ్రిజ్‌భూషన్ నియమింపబడినట్లు నేడు అధికారిక్యా ప్రకటించబడింది. (పి. టి ఐ)

కర్నల్ రఘుబీర్ సింగ్ మృతి

పాటియాలా, జనవరి 7. పెప్సూ ముఖ్యమంత్రి కర్నల్ రఘుబీర్ సింగ్ ఈరాత్రి 10-30 కు పరమపదించారు ఆయనకు 62 ఏండ్లు. చాలాకాలంగా వ్యాధిగ్రస్తులై వున్నారు. ఆయన పనికలో తోటి మంత్రులు, ఉన్నతోద్యోగులు ఆయనప్రక్కనే వున్నారు నిన్న పాటియాలా మహారాజా సుహారాణి వచ్చి ఆయనను చూసి వెళ్ళారు.

పూర్వం పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా పనిచేసిన కర్నల్ సింగ్ 1947 లో కాంగ్రెస్‌లో చేరారు. 1951,52,54 లో ముఖ్యమంత్రి పదవి నిర్వహించారు.

కొత్త తపాలబిళ్లలు

న్యూఢిల్లీ, జనవరి 9. జనవరి 26, రిపబ్లిక్ దినోత్సవ సమయమున ప్రాతస్టాంపులస్థానే కొత్తరకపు స్టాంపులను జారీచేయ భారత తపాలా, తంతిశాఖ నిర్ణయించారు. ఈస్టాంపులు పంచవర్ష ప్రణాళికక్రింద జరుగుతున్న కార్యకలాపాలను విస్తరించేగా వుంటవి. కనీస స్టాంపు నుండి 10 రూపాయిల స్టాంపువరకు 18 రకాల స్టాంపులను జారీచేస్తారు.

వైమానికుల చెర విముక్తి సమస్య

హామర్‌షెల్డ్ చౌ ఎన్ లే కడపటి చర్చ

హాంకాంగ్, జనవరి 9: సమితి కార్యదర్శి డాగ్ హామర్‌షెల్డు రేపటి గోవాన సైనా ప్రధాని చౌ ఎన్ లే సమాలోచనలు, బహుశా ఇది ఆఖరుసారి కావచ్చు, కలుసుకుంటారు.

ఈ సమావేశాలు అమెరికా గూఢచారులను 11 మందిని విడిపించడానికి జరుగుతున్నాయి. ఇంతవరకు వీరిదగ్గిమొత్తం 12 గంటల 15 నిమిషాల సేపు ఈ విషయాన్ని గూర్చి, మాటలాడుకున్నారు. అయితే ఏమి మాట్లాడుకున్నారు అన్నది వైవాలను పొక్కలేదు సమితిగోను తెలియడంలేదు నిన్న ఒక్కగోజున వీరిద్దరు ఏకపక్షంగా రెండు గంటలసేపు మాట్లాడారు. దీన్ని చూచి, ఈ మంతనాల్లో ఏదో ఒప్పందం ఈ విషయాన్ని గురించి కుదిరే వుంటుందని కొంతి మంది అంటున్నారుగాని, బుదిమంతులుమాత్రం ఊహాగానాలు చేసి లాభంలేదంటున్నారు.

సమితి కార్యదర్శి ఈ సమాలోచనలను ముగించుకొని, మంగళవారంనాడు న్యూయార్కుకు బయలుదేరి పోతాడు. కాంటన్, హాంకాంగ్, హనోయీలు, కాన్‌ఫరెన్స్ రూంలో, ఈ మార్గంగా పోతాడు. ఇక రేపు వీరి సమావేశం ఎప్పుడు జరుగుతుందో తెలియదు అందువల్లగూడా నిన్న వీరిద్దరు ఏదో పదుర్చుకున్నారని, నేడు పూరికే అపదుర్చుకున్నదాన్ని పరిశీలన చెయ్యడానికి మాత్రమే సమావేశం అవుతున్నారని కొంతిమంది పరిశీలకులు భావిస్తున్నారు.

'భారతవాణి' తెలుగు చిత్రం

ఎన్నికలు తర్వాతే ఆంధ్రలో విడుదల

న్యూఢిల్లీ, జనవరి 9 గాంధీజీ జీవితాన్ని చిత్రిస్తూ నిర్మించబడిన "భారతవాణి" తెలుగు చిత్రం నేడిక్కడ ప్రదర్శించబడింది ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, అనేకమంది అధికార అనధికారం ప్రముఖులు హాజరయ్యారు. ఆంగ్ల వాఖ్యతో నిర్మించబడిన ఈ "భారతవాణి" చిత్రాన్ని భారతీయ భాషలకు అనువదించి విడుదల చేయడానికి ఇది తోలిసారి.

దీనికి తెలుగులో వ్యాఖ్యానం శ్రీ దీపులపల్లి వెంకటకృష్ణశాస్త్రి గారు వ్రాశారు పాటలు శ్రీమతి ఎం ఎస్ సుబ్బులక్ష్మి పాడారు.

ఈ చిత్రాన్ని ప్రస్తుతానికి హైదరాబాదులోనూ ఉత్తర దేశంలోనూ ఆంధ్ర జనాభా తగినంతగావున్న పట్టణాలలోనూ విడుదల చేయడానికి నిర్ణయించబడింది.

ఆంధ్రరాష్ట్రంలో మాత్రం ఎన్నికలు పూర్తిఅయిన తరువాతనే దీన్ని ప్రదర్శనకు విడుదల చేస్తారట.

బాలానందం నాటికల పోటీలు

మదరాసు, జనవరి 9 ఆంధ్ర బాలానంద సంఘమువారిచే దేశంలను 25-వ తేదీని ప్రారంభింపబడిన పోటీలు జనవరి 2-వ తేదీ ఆదివారం వాణీ మహాల్‌లో జరిగిన ప్రదర్శనములతో ముగిసినవి. ఆ నాడు శ్రీ యస్ టి రామారావుగారు అధ్యక్షత వహించి, పోటీలలో గెలచిన బాల బాలికలకు బహుమతులు పంచిపెట్టారు

బహుమతులకు పూర్వము ఆ యా పోటీలలో విశేషములుగా వుండి సహాయపడిన శ్రీ నీలంరాజు శేషయ్యగారు, శ్రీ కంగర వెంకటసుబ్బయ్యగారు, శ్రీ వెంపటి సత్యంగారు బాల బాలికల ప్రదర్శనాలను ప్రశంసించుచు మంచి సూచన లిచ్చారు "పిల్లలు వేదికపై మాదిన నటనాప్రతిభనుచూసి మున్ముందు మన తెలుగు నాటకరంగానికి మంచిరోజులు రాకపోవునా అనే ధైర్యం కలుగుతోంది" అని శ్రీ శేషయ్యగారు అన్నారు. శ్రీ యస్. టి రామారావుగారు మాట్లాడుతూ "సినిమాలకు అమ్ముడు పోయిన తిమనంటి వారి వృత్తియులను అనుకరించక ఆభ్యుదయకరమైన వృత్తియులను ఎక్కువగా ప్రదర్శించాలని" సూచించారు. నాటికలలో పిల్లలు చాలా ప్రజ్ఞ మాపారని కొనియాడారు. బాలానంద సంఘమునకు మదరాసులోని తెలుగు సంస్థలన్నియూ తోడ్పడాలని చెప్పారు.

శ్రీమతి "అక్కయ్యగారు" ధరణీ సీర్పర్సనుగా పంపిన రూ 116 కొత్త సంవత్సరపు కానుకకు కృతజ్ఞత తెలిపారు.

శిశు విహారసమితి

మదరాసు, జనవరి 8: మదరాసు పట్టణములో ఫుట్‌పాతులలను, కార్పొరేషనులలను, హార్బరులోను పనిచేసే కార్మిక స్త్రీల పిల్లలకు విద్యా వినోద కేంద్రములు స్థాపించుటకు గాను "శిశు విహార సమితి" అనే పేరుతో ఒక సంస్థ రిజిస్టరు చేయబడినది. ఈ సమితి వారు ఈ సంక్రాంతి రోజున రాయపురంలో వున్న అంజనేయనగర్‌లోని ఆంధ్ర బాలబాలికలకు ఒక శిశు సంక్షేమ కేంద్రం స్థాపించి నిర్వహించారు మదరాసులోని ఇతర సమీప బడిన ప్రదేశములలో కూడా ఇటువంటి సంస్థలను త్వరలో స్థాపింపనున్నారు.

హోమియోపతిలో రిజిస్టర్ కాని వైద్యులు

నిషేధం కూడదని అఖిల భారతసభ విజ్ఞప్తి

గయ, జనవరి 9. రిజిస్టరు కాని వాళ్లు హోమ్యోపతి వైద్యం చేయటం మీద నిషేధం విధించరాదని 'అఖిల భారత హోమ్యోపతి వైద్యుల మహాసభ' తీర్మానించింది.

హోమ్యోపతి వైద్యం విషయమై ప్లానింగ్ కమిషన్ ప్రణాళిక పంచవర్ష ప్రణాళికలో చేసిన ఏర్పాట్లకు సంతృప్తిని వెల్లడిస్తూ మరొక తీర్మానం కూడా చేయబడ్డది.

నిన్న సమావేశం నాగపూర్‌లో జరుగుతుంది

"హోమియోపతి అశాస్త్రీయమైనది కాదు"

గయ, జనవరి 8: భారతదేశంలో వైద్య విషయాలలో ఆలోచన శాస్త్రీయదృక్పథం లోపించివున్నదనీ, ఇందులో కొరవడిన పరిశోధన చేసేవారికి ద్రవ్యమూ, పరిపూర్ణమైన మార్గదర్శకత్వము లేకపోవడమేనని పార్లమెంటు సభ్యుడు డా॥ జగన్నాథ్ ఈవేళ యిక్కడి అన్నారు.

యూనివర్శిటీ హోమియోపతిక్ వైద్యుల 11-వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ హోమియోపతిక్ వైద్యం శాస్త్రీయమైనది కాదనే ఆరోపణలను డా॥ జయసూర్య తిరస్కరించారు. వైద్య పరిజ్ఞానమును యేవిధంగానూ హెచ్చించనిది జీవితం అలోపతిక్ వైద్యులు వైద్యమునకు సంబంధించిన శాస్త్రీయ సమస్యలపై నిర్ణయాలు చేయడానికి పూర్తి లేదు. శాస్త్రంలో రామన్ మేఘనాథవాసు ప్రసిద్ధ గాంచారు గణితంలో రామానుజం, ప్రతిభ చూపారు కాని వైద్యంలో ఒక్క సుబ్బారావుగారు తప్ప, విదేశీయ ఔషధాలయాలలో పరిశోధనలు చేసిన సుబ్బారావుగారు తప్ప మరెవ్వరూ పరిశోధనలు చేసి కీర్తి ప్రతిష్ఠలు సంపాదించినవారు లేరు.

భారతదేశ ఆరోగ్య సమస్య పాంపీక-ఆర్థిక సమస్యతో ముడిపడివున్నది ఆరోగ్యశాఖవారు గాని, ప్లానింగు కమిషను గాని ఈ విషయాలను గూర్చి శ్రద్ధ వహించలేదు. మనకంటె పేదదేశాలు మన దేశమును యెదుర్కొంటున్న సమస్యలవంటి సమస్యలను పరిష్కరించడానికి కొత్తమార్గాలు, ఖర్చు తక్కువగా వుండే మార్గాలను కనిపెట్టాడు. రష్యా వైద్యశాఖ ఇందుకు విదర్శనము. మనవాళ్ళు పాతపంథానే అనుసరిస్తున్నారు."

తమ వైద్యం శాస్త్రీయమైనదని ప్రజలకు విశ్వాసం కలిగించి ప్రభుత్వం తమ వైద్యాన్ని గుర్తించేటట్లు చేయాలని శ్రీ జయసూర్య హోమియోపతిక్ వైద్యులనుద్బోధించారు

జెయిను పానుభూతి

భారత ఆహార శాఖమంత్రి శ్రీ జెయిను సభను ప్రారంభిస్తూ హోమియోపతిక్ వైద్యుల ఉద్యమంపట్ల సంపూర్ణమైన పానుభూతి వెల్లడించారు.

కళాఖండాల కొనుగోలు సంఘం

ఫిబ్రవరి 18 న హైదరాబాదుకు రాక

హైదరాబాదు, జనవరి 16: అమ్మదలచుకొన్న వారినుంచి జాతీయ కళాఖండాలను కొనుగోలు చేయడం నిమిత్తం జాతీయ కళాఖండాల కొనుగోలు సంఘంవారు రేపు శ్రీ జనవరి 18 వ తేదీ నాడు హైదరాబాదుకు రానున్నారు.

వెనుకబడిన తరగతుల అభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 8: వెనుకబడివున్న తరగతుల ఫెడరేషను వెనుకబడిన తరగతుల కమిషనుకు ఒక విజ్ఞప్తి సమర్పిస్తూ ఈతరగతుల అభివృద్ధికి పదిహేనేళ్ల కార్యక్రమమును సూచిస్తున్నారు.

గ్రామాలలో వెనుకబడిన తరగతుల రుణగ్రస్థతను తొలగించడానికి కానూనులు చేయాలనీ, ఈతరగతుల వారికి భూమి యివ్వాలనీ, ఈతరగతుల వారు గ్రామాల్లో నిర్వహించే పరిశ్రమలకు తగినంత ద్రవ్యసహాయం చేయాలనీ, సాంకేతిక విద్యకు యేర్పాటు చేయాలనీ, యీతరగతి విద్యార్థులకు విద్యార్థి వేతనాలు, స్థలం పెండ్లు యివ్వాలని సమితి సూచిస్తున్నది.

ప్రభుత్వోద్యోగాలలోనూ, ప్రభుత్వంతో సంబంధంవున్న సంస్థల ఉద్యోగాలలోనూ ఈతరగతి వారికి కేటాయింపు విషయమైనూడా సమితి సూచనలు చేసింది. యీసూచనల మేరకు 100 కి 15 మంతులు, షెడ్యూల్డు తరగతులకు 5 మంతులు, కొండజాతులకు 60 మంతులు, మిగిలిన యితర వెనుకబడిన తరగతులకు కేటాయించాలి.

ఈతరగతులను వృద్ధికి తీసుకువచ్చడానికి ఉత్తమమార్గాలు వారి కులవృత్తి గౌరవాన్ని పునరుద్ధరించడమూ, వారి ఆర్థికస్థితిని ఇక్కడ చేయడమూ, విద్యద్వారా కులతత్వాన్ని నిర్మూలించడమూ, విద్యకు, ఆరోగ్యానికి, గృహనిర్మాణాలకు తగినంతట్లు చేయడమూ అని సమితి తమ విజ్ఞప్తిలో చెప్పుతున్నది.

మైసూరు సమ్మెలో మరిముగ్గురి అరెస్టు

నిషేధాజ్ఞనుమీరి ఊరేగింపు సాగించిన ఫలితం

బెంగుళూరు, జనవరి 9: నిషేధాజ్ఞను మీరి విద్యుచ్ఛక్తి సమ్మెదార్ల ఊరేగింపు ఒకటి సాగించి బందుకై పోలీసులు ఇవాళ ముగ్గురిని కస్టడీలోకి తీసుకొన్నారు.

ఈ సమ్మె ఆరంభమై 14 వ రోజు ఈ సమ్మెను విరమింపజేసే ప్రయత్నాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి

ఈ సమ్మె విషయమై ముఖ్యమంత్రితో మరొకమారు మంతనాలు జరిపిన రాష్ట్రశాసనసభ్యులు ప్రజాసోషలిస్టు ప్రతిపక్షనాయకుడు మహమ్మద్ ఇమాంగారు ఇవాళ పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తూ, ఉద్యోగులు తమ సమస్యలు విప్పి చెప్పారు కొన్నిట్లు చెప్పారు న్యాయమైన పరిష్కారం త్వరలోనే ఏర్పడగలదని నేను అన్నారు.

నగరంలోని ముప్పయి ట్రేడ్ యూనియన్లు కాలూరు ప్రతినిధులు ఇవాళ సాయంత్రం ఇక్కడి సమావేశమై తమ సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు సమర్పించారు. ఈనెల 15 వ తేదీన విరసమదినం జరపడానికి, ఆ రోజున ప్రభుత్వంవారు సభలు, కార్మిక సమ్మేళనాలూ జరపడానికి కూడ వారు నిశ్చయించారు.

తరతరాదా పరిష్కారానికై ప్రభుత్వంతో రాయబారాలు జరిపేనిమిత్తం ఒక సంఘం కూడ ఏర్పాటు చేయబడింది.

శాసనసభ్యుని అరెస్టు

బెంగుళూరు, జనవరి 9: నిషేధాజ్ఞను ధిక్కరించి విద్యుచ్ఛక్తి సమ్మెదార్ల ఊరేగింపును తీసుకోవటానికి ప్రయత్నించినందుకై రామనగర శాసనసభ్యుడు, మైసూరు ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి యస్. గోపాలగౌడ గారితో పాటు ఇవాళ ఉదయం పోలీసులు కస్టడీలో తీసుకొన్నారు.

ఊరేగింపు బయలు దేరుతుండగా పోలీసు అధికారులు అక్కడికివెళ్లి, చెదరిపోవలసిందిగా చెప్పి చూచారు. కాని, వారు వినిపించుకోకుండా ముందుకు సాగబోయేటప్పటికి పోలీసులు చిన్న లాఠీఛార్జి చేయవలసి వచ్చింది పై అయిదుగురిని కస్టడీలోకి తీసుకోవలసి వచ్చింది అందుమీదట సమ్మెదార్లు పోలీసు కార్యాలయం వైపు పోబోయారు. ఇంతలో కర్ణాటకగారు వచ్చి చెప్పేటప్పటికి ఆందోళన ఎలాగో దారిన పోయారు.

దీపాల దీపితులకు చెందుపొందిన దివ్య నగరం మైసూరు నిన్న రాత్రి మూడు గంటలకు పూర్తి కటికచీకటిలో మునిగిపోయింది. ఎక్కడో ఫీడరు లైనులు ఎవరో తెగగొట్టడంవల్ల విద్యుచ్ఛక్తి అకస్మాత్తుగా బందయిపోయింది. సమ్మె ఆరంభమయింది లగాయతు మైసూరులో ఇలా జరగడం ఇదే మొదటిసారి.

400 మంది పోర్చుగీస్ సైనికులు

డామన్ రేవుకు రాక

బొంబాయి, జనవరి 9.. గోవా పోలీసు దళాధిపతి కెప్టెన్ రాంబా, పోర్చుగీసువారి, 400 మంది సైనికులను వెంటపెట్టుకొని డామన్ రేవులో దిగినట్లు ఇక్కడి గోవా జాతీయవర్గాల వారు ఇవాళ చెప్పారు. సైనికులలో 8 మందినుండి తిరిగివచ్చిన రెండు చిన్న ఓడలు డామన్ సమీపంలోనే ఉన్నట్లు వీరు చెప్పారు. గోవా ఉద్యమ నాయకులు నేడో రేపో డామన్‌పై విరుచుకపడి దాన్ని వశపరచుకుంటారన్న భీతాతంకం పోర్చుగల్‌లో ఐయులకే రింది. దాన్నిగురించి మొన్న పోర్చుగల్ విదేశాంగశాఖ ఒకప్రకటనకూడా చేసింది. (యు. పి ఐ)

పశ్చిమబెంగాల్లో పాలికాపుల అరెస్టు

కిసాన్‌సభ ప్రముఖుని ప్రకటన

కలకత్తా, జనవరి 8: 24 పరగణాల జిల్లాలో డిసెంబర్ లో కోతలప్రారంభమయినది మొదలు ఇప్పటివరకూ ముప్ఫై 3 వేలమంది బిర్గాదార్లు (పంటలో భాగం తీసుకుని పాలుచేసే పాలికాపులు) అరెస్టుఅయినట్లు పశ్చిమ బెంగాల్ కిసాన్‌సభ ప్రతినిధి, శాసనసభ్యుడూ అయిన బంకిముముఖర్జీ నిన్న ఇక్కడి వెలడించారు భూస్వాములు ధీర్యాదులమీద పోలీసు అరెస్టుఅయినారు. బర్గాదార్లచేతనున్ని ఉలంఘించటం, కోతలసమయంలో దొంగిలాలు జరిపినట్లూ వీళ్లమీద ఆరోపించబడ్డది

"పాలికాలు తీసుకున్న భూముల మీద పంటను కుప్పలు వేసి పాలుపంచుకునే విషయంలో అసలు ఈ తగాదా తన్నింద భూస్వాములు పాలికపుల్లను తొక్కి పారేసి, సాంతి తీరగాళ్ళచేతనే పాసుచేయించినట్లు చెప్పటానికి ప్రయత్నిస్తున్నారు ఏప్రిల్ లో అమలులోకి రాబోతున్న బర్గాదార్ల చట్టంక్రింద బర్గాదారీ భూములు ప్రభుత్వానికి సంక్రమించి, బర్గాదార్లుభూమి లేని కూలీల స్థాయికి దిగిపోతారు ఈ చటం అమలుకముందే భూములను స్వాధీనంలోకి తెచ్చుకునే నిమిత్తం భూస్వాములు ఈవిధంగా చేస్తున్నారు. అని యాయన వివరించారు.

కొన్నిచోట్ల మాత్రం భూస్వాములు పాలికాపుల స్థానంలో సాంతిపతిగాళ్లచేత పాసుచేస్తున్న మాట నిజమేనని ఆయన అన్నారు.

నేపాల్‌లో శాంతి భద్రతల రక్షణ

ప్రజాస్వామ్య వాదులకు ప్రధాని విజ్ఞప్తి

ఖట్మండూ, జనవరి 8. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో తోడ్పడి, శాంతియుత పునర్నిర్మాణానికి దారి సుగమం చేయవలసిందని నేపాల్ ప్రధాని ఎం. పి కోయిరాలా ఇవ్వాళ ప్రజాస్వామ్య వాదులకు విజ్ఞప్తి చేశారు.

పోసుబజారు నేపాలీ కాంగ్రెసు ప్రాంగణం దగ్గర జరుగుతున్న సత్యాగ్రహ ప్రదర్శనలు ఏమీ లేకుండా, ఆయన ప్రభుత్వమూహూడా అరాజకాన్ని నివారించవలసి ఆయన హెచ్చరించారు.

నావికులకు ఇతోధిక సౌకర్యాలు

బొంబాయి, జనవరి 9: నావికులకు నవతిగృహాలూ, విశ్రాంతి, క్రీడామందిరాలూ, మెరుగైన పోషకాలు కల్పించడం, వారి శ్రేయోభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం మొదలైన విషయాలలో కేంద్ర ప్రభుత్వాన్ని సలహాలు ఇచ్చే నిమిత్తం జాతీయ శ్రేయోసంఘం పేరిట ఒక సంఘం నెలకొల్పడానికి ప్రభుత్వం సంకల్పించినట్లు నేడిక్కడి తెలియజేసింది దీనికి కేంద్ర నౌకాశాఖ మంత్రి అధ్యక్షులుగా ఉంటారు. కేంద్రం తరపునా, కార్మికుల్ని కాపాడే ప్రభుత్వాలతరపునా, నావికుల సంఘాల, నౌకాయజమానుల తరపునా ప్రతినిధులలో ఉంటారు.

నుబాదులు నేడో రేపో డామన్‌పై విరుచుకపడి దాన్ని వశపరచుకుంటారన్న భీతాతంకం పోర్చుగల్‌లో ఐయులకే రింది. దాన్నిగురించి మొన్న పోర్చుగల్ విదేశాంగశాఖ ఒకప్రకటనకూడా చేసింది. (యు. పి ఐ)

గంటలతరబడి సంతోషము యిచ్చే తాతావారి ఒక సువాసన సబ్బు

ఈ సబ్బుయొక్క వెల్వెటవలె మెత